చైనా కమ్యూనిస్టుపార్టీ ఆంతరంగిక స్థితిలో కొన్ని అంశాలపై 'ప్రావ్దా'

35 ఏండ్లలో రెండుసార్లు మాత్రమే పార్టీమహాసభలు జరిగినదుస్థితి

విశాలాంధ్ర

పెద్దకథ

మారని మనసులు

పుష్పలేశ్వరంలో రైలు ఆగింది. మాధవరావు మెల్లగా దిగి నీరసంగా అడుగులు వేస్తూ గేటుదగ్గరకువచ్చి టిక్కెట్టు ఇచ్చివయట పడ్డాడు.

రోహిణి కార్తె ఎండ మండిపోతోంది. పడమటి గాల్పులు ఈడ్చికొట్టున్నాయి. నానీకి పుటాల్లో రగి అరిపోయి మంట పుడ్తోంది. గొంతు అచ్చుకుపోయి మంచినీటికోసం తహతహ లాడ్తోంది ప్రాణం. ప్రక్కనున్న సోడా షాపులో సోడాత్రాగి బల్లకు చేరగిలబడి కూర్చున్నాడు మాధవరావు.

ఇప్పుడు తను రామాపురంవెళ్లాలి. ఆవూరు అక్కడకెంతదూరమో ఎలా వెళ్ళాలో అతనికి తెలియదు. ఆమాటకొస్తే ఆ ప్రాంతానికి రావడమే కొత్త.

బయట ఎండకు గుండెలవిసిపోతున్నాయి. అడుగు ముందుకువేయటానికి భయమౌతుంది. నల్గొండ ఎండలకు తాళలేకగదా తను రామాపురం బయలుదేరింది! కాని ఈ తీరప్రాంతములో గూడా ఈ ఎండలేంటి చస్మా?

"బాబూ! బండి కట్టమంటారా?" బండివాడి పిలుపులో ఆగోవనలకు అంతరాయం గలిగింది.

మాధవరావు కుదురుగా కూర్చొని "రామాపురం ఇక్కడి కెంతదూరం?" అడిగాడు.

"పది మైళ్లుంటుందండి... బండి కట్టమంటారా?"

"ఎన్నులు పోవా?"

"ఐళ్లు పోవడమే కష్టమైతే ఐన్సు లేద పోతాయి?

"మరి బాడుగ ఎంత తీసుకుంటావు?

"మీ దయ. అందర్నిచ్చినట్లే ఇవ్వండి."

గంటలు గంగల మంటూ బయలుదేరింది ఒంటెద్దు బండి.

వీధుల్లో అట్టే జనంలేదు. విసిరేసి నట్టుగా అక్కడొకరు ఇక్కడొకరు గొడుగు వేసుకునో, గుడ్డ కప్పుకునో పోతున్నారు ఊరకుక్కలు చెట్ల నీడన కళ్ళు మూస్తూ తెడుతూ పడున్నాయి. కాళ్ళకు రక్షణలేని మనుష్యులు రోడ్ మీద హై జంపులు లాంగు జంపులు తీస్తున్నారు. ఆఫ్రికా దేశపు ఆదివాసియువతి చెక్కిళ్లలా నిగనిగ లాడుతున్న తారురోడ్డు బండి క్రిందుగా జారిపోతోంది!

వీరాంజనేయ కారీ ఎంపోరియం, శివాజీ కంగన్ హౌస్, సావిత్రీ హెయిర్ కట్టింగ్ సెలూన్, మహాత్మా గాంధీ మిలిటరీ హోటల్ వగైరాలు వెనక్కు పోతున్నాయి.

బండి ఊరుదాటి, ఏరుదాటి కాలేజీ నమీ పానికి చేరింది. అక్కడంతా ఒక సహారాలా ఉంది. నేల కగలు పొగలు కక్కుతోంది.

ఈదురుగాలికి దుమ్ముసుళ్ళుతిరిగిపోతోంది. కాకులు తమ ఎర్రటి నోళ్ళను తెర్చి నీటి కోసం తాటిచెట్లమీద కూర్చొని ఆశగా చూస్తూ ఆగి ఆగి అరుస్తున్నాయి.

పాటకజనం పొట్టకోసం పుల్లలమోపులు నెత్తిన పెట్టుకొని మల్లేశ్వరం పోతున్నారు. కొందరు రోడ్డుప్రక్క తాటిచెట్ల నీడల్లో బరువు దించుకొని నే దతీర్చుకుటున్నారు!

బండి అలా కొంత దూరంపోయి ఒక మలుపుదగ్గర మోరాయించింది. బండివాడు సర్వికెత్తతో ఒక్కచరువు చరిచాడు. ఎడు వెనక్కు ముందుకు గుండుకొని మలుపుతిరిగి ఆడవిమార్గం పట్టింది. ఎటుచూచినా సరివిచెట్లే! బారులుతీర్చిన శిపాయిల్లా నిటారుగా నిలబడి నింగివైపు చూస్తున్నాయి. నేలంతా ఎండిన సర్వికుళ్ళతో నల్లగా పులుముకుపోయింది. బండివాడు తప్పుదారి పట్టినటేలేదుగదా!... మాధవరావుకు గుండె వేగంగా కొట్టుకొంది.

కానీ ఆ ప్రాంతం నిర్జనం గాదు. దూరాన చెట్లుకొమ్మలు విరిచి పుల్లమోపులు కట్టున్నారు కొందరు. సర్వి చెత్త ఏరి మూటలు కడుతున్నారు మరికొందరు. పొదల చాటున దాగుడు మూత లాడుచున్న జింకను చూచి మిట్టమధ్యాహ్నం ఈ అడవిలో ఈ రొమాన్సేంటి చెప్మా! అనుకున్నాడు మాధవరావు.

రోడ్డు రోడ్డుగా లేదు. కంకరంతా పైకి లేచి సూదుల్లా మొనలు దేలివున్నాయి.

దారినిండా గోతులు. గొడ్డు అంగలారుస్తూ ఈలోపమంటూ నడుస్తోంది. బండి కుదుపులకు మాధవరావు నడుము విరిగిపోతోంది.

అడవి దాటింది బండి. 'హమ్మయ్య' అనుకున్నాడు మాధవరావు. అక్కడ నుంచి రోడ్డు కిరువైపుల గరువు భూములు వీడవాడి గుండెల్లాఎండిమండిపోతున్నాయి పొలాల చుట్టు తాటి కర. చెట్లన్నీ ఆకు కాయతో. గరువు రైతుఇల్లాలులా ఉన్నాయి.ఎండలకు అడుగంటిపోయన్న దొడువుల్లో దొరాడి వాటినిండా బురద పులుముకొని వేనవి తాపాన్ని పోగొట్టుకోటానికి ప్రయత్నిస్తున్నాయి గేదులు. తాటి కాయలు కోసి బస్‌లాంటి లేత ముంజలను జుర్రుతున్నాడు గొర్లగాడ విల్లలు.

పొద్దు దాగా ఏట వారింది. కాని ఎండ తీవ్రత తగ్గలేదు. గాలివల్లగా వీస్తోంది. కాని శరీరం బంకలు సాగుతూ జిడ్డుగా తయారైంది. వాతావరణం చాల వింతగా మారింది!

ఎదురువస్తున్న గొడ్డును తప్పుకోబోయి ప్రక్కకీడ్చింది ఎద్దు బండి పోయి గుంటలో ఇరుక్కుంది. మాధవరావు తూలిముందుసుసడ్డాడు. ముఖానికి దెబ్బతగిలింది 'అబ్బా' అన్నాడు మాధవరావు.

మాధవరావు బండి దిగి అటు ఇటుచూచి "ఎంత దూరంలో ఉన్నాం?" అన్నాడు.

"ఆ కనబడేదే ఊరండి. ఎంతోదూరంలేదు. అన్నాడు బండివాడు. బండిని గుంటలోనుంచి రోడ్‌కు ఎక్కిస్తూ.

చూపులకు ఊరు చాల అందంగానే ఉంది. ఊరి మొదట్లో రామాలయం, బహుశా అందుకే కాబోలు ఆ వూరు కాపేసు వచ్చింది! గుడి దాటగానే కొబ్బరితోటలు ఆ తోటల్లో అందమైన బంగళాలు వాటి తెమరుగా ఆకాశంతో నే స్తం గలిసే సముద్రం!

మాధవరావు మెల్లగా సముద్ర తీరానికి చేరాడు. నిజానికి తీరమంటే ఎంతోదూరం లేదు. అసలు ఊరే సాగరం. ఊళ్లోనే షికారు చేస్తున్నట్లుంటుంది.

తీరంలో అట్టే జనంలేరు. లావుపాటి పొగడాలు ఆరబోసినట్లుగా ఎర్రటి ఎండ్రకాయలు మందలు మందలుగా ఉన్నాయి. నలుగురు జాలర్లు నీటిలోకి వలను విసిరి చిన్నరకపు చేపల్ను పట్టుతున్నారు. కొందరు కుర్రకుంకలు గుంటలుతవ్వి తెల్లటి పీతల్ను పట్టున్నారు. ఒడ్డున ఇసుకలో తెప్పకొయ్యలు విశ్రాంతి తీసుకొంటున్నాయి.

ఆ విశాల విసీల మహాజలరాశిని చూచేసరికి మాధవరావుకు మొదట్లో భయం వేసింది. తర్వాత ఆశ్చర్యం గలిగింది. ఆ తర్వాత ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయినాడు. అలా చూస్తూ ఎంతకాలం ఉన్నాడో అతనికే తెలియదు. అతని ముప్పది ఏండ్ల జీవితంలో సముద్రాన్ని చూడడం అదేమొదటిసారి!

ప్రొద్దున ఎప్పుడనగా తిన్నాడో ఏరనంగా ఉంది. పైగా దాహం విపరీతంగా వేస్తోంది. శరీరం తేలిపోతోంది. కాళ్ళు విశ్రాంతి కోరుతున్నాయి. అలా ఎండలో వగదుస్తూ నిలబడలేడు. ఎక్కడో ఒక చోట విశ్రాంతి తీసుకోవాలి. ఎక్కడ? ఎక్కడ? ... ...

కళ్లు తెలిచేసరికి మాధవరావు దాపునున్న కొబ్బరి తోటలో ఉన్నట్లు గ్రహించాడు. తోట లోని బంగళా మూసి ఉంది. తను అక్కడకు ఎలా వచ్చింది తెలియదు. బహుశా అతని కాళ్ళు ఈడ్చుకొచ్చి ఉండవచ్చు. మాధవరావు కొబ్బరి కాయలకేసి ఆశగా చూసి పెదవులు తడిచేసుకొని నిట్టూర్చాడు.

"ఎవరక్కడ?"

మాధవరావు ఉలిక్కి పడి వెనుతిరిగాడు. ఎదురుగా ఎవరో కాకిగుడ్డల మనిషి.

"నాది ఎర్రోండ. వల్లగాలికి వచ్చాను. రెండు నెలలబాటు యిక్కడ ఏదైనా ఇల్లు దొరుకుతుందా"గడ గడ అనేశాడు ఎదురైన మంచిదనుకొని.

"అల్లా ఏదిః యాడ దొరుకుద్ది ఈడు" చప్పరించినాడు కాకి గుడ్డల మనిషి.

"ఈ బంగళా ఎవరిదో?"

"హైవేన్ వాళ్ళది. రాదారి బంగళా అటూరు. రేపు బద్రాబాదునుంచి ఎవరో ఆఫీసరు వత్తాడంట. చోటు దొరకదు."

"నీ విక్కడ ఏం చేస్తుంటా?"

'ఈ బంగళా కాద వాళ్ళిన్ని. నా పేరు శూరయ్య."

"చూడు, సూరయ్యా! కానిని మంచినీళ్ళు ఇప్పిస్తావా?"

"ఆఁ; శానదూరం పోవాలే ... పోనీ కొబ్బరినీళ్ళు తాగుతారా, బాబూ?"

మాధవరావు ఆశ్చర్యానికి మేరలేదు. వాడరుకు తనమీద ఎందుకో అంతదయ?

సూరయ్య బంగళా తలుపులుతీసి వడక కుర్చీ ఒకదానిని పంచలో వేశాడు. మాధవరావు కొబ్బరి నీళ్ళు త్రాగి లేత కొబ్బరి తిని కుర్చీలో ఎడుకొని నేద తీర్చుకుంటున్నాడు. ప్రక్కనే అరుగుమీద సూరయ్య కూర్చున్నాడు.

"అయితే సూరయ్యా! ఆ బంగళాలన్నీ ఎవరివి? మనుషులున్నట్లు కనబడరే?" అడిగాడు మాధవరావు.

అవన్నీ ఏడయాడో మా రాజులవండి. కట్టించారేగాని వచ్చిన పాపాన పోలేదు. ఎవరో అదికార్లే వచ్చిపోతూంటారు. మనబోట్లకు ఇవ్వరండి." అన్నాడు.

మాధవరావు ప్రాణం చివుక్కుమంది.

ఇంతలో ఒక కారువచ్చి ఆగింది. అందులో నుంచి ఇద్దరు యువతీ యువకులు దిగారు. సూరయ్యఎదురేగి ఆహ్వానించి కొబ్బరినీళ్ళతో ఆతిథ్యం ఇచ్చారు. వారిద్దరూ సముద్ర తీరాన షికార్లుచేసి తిరిగి వెళ్తూ సూరయ్య చేతిలో రెండు రూపాయ లుంచారు. 'మారాజులు' అంటూ సలాం కొట్టి మాధవరావువంక చూస్తూ జేబులో కుక్కు కున్నాడు సూరయ్య.

వాచదు సూరయ్యకు తనమీద అంతదయ ఎందుకు పుట్టు కొచ్చి వో అప్పటికిగాని అర్థంగా లేదు మాధవరావుకు!

"ఈడ ఎవరికి ఏపని కావాలన్నా కరణం గారి మాటలేంటే ఏదీ జరగదు. బాబూ, ఆడకే ఎల్దాంరండి" అంటూ దారి తీశాడు సూరయ్యా. మాధవరావు అనుసరించాడు.

ఊరి మొదట్లో ఉన్న బంగళాలను చూచి అదే గ్రామం కాబోలని భ్రమ పట్టాడు మాధవరావు రాగానే, కానీ అసలు ఊరంతా తూర్పు వైపునే ఉంది. దారిన పోతుంటే ఆకుపూలు, ఉన్న కిలి గృహాలు, మొండిగోడ్ల పేలా పెట్టబడిన పురాతన కొం తనదంపోపాటు కారణ మేమిటంటే విజ్ఞానం సంపాదించ వాడం దేసింది. ఈ విధిలం. బహిరంగసభ జరిగింది

శ్రీ కాజ సుబ్బారావు

[సోవియట్ కమ్యూనిస్టుపార్టీ, ప్రపంచంలోని యితర కమ్యూనిస్టుపార్టీలూ, రివిజనిస్టులుగా మారి మార్క్సిజం లెనినిజంకు స్వస్తి చెప్పినారని చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం పదేపదే బహిరంగంగా ప్రకటించి, చైనా కమ్యూనిస్టుపార్టీ, ఇండోనీషియాపార్టీ వంటి మరికొన్ని పార్టీలు మాత్రమే "పరిశుద్ధ" మార్క్సిజం లెనినిజం యొక్క పతాకను పడకుండా నిలబెట్టాయని ఆత్మస్తుతి చేసుకొంది.

చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వపు నిరాధార ఆత్మస్తుతిని "ప్రావ్దా" వ్యాసం బట్టబయలు చేస్తుంది. ఇందులో ప్రస్తావించబడిన వాస్తవాల తార్కిక పర్యవసానం యేమంటే, చైనా కమ్యూనిస్టు పార్టీ తనయిల్లు తాను చక్కబెట్టుకోవటం మంచిదనీ, తాను విదేశాలలోచేస్తే బోధలు తన దేశంలో ఆచరించడానికి ప్రయత్నించడం మంచిదనీ, చైనా కమ్యూనిస్టుపార్టీ ధోరణి వాస్తవ జగత్తుకు దూరమై అబద్ధాల మీద ఆధారపడింది గనుక, స్వయంగా తాను ఆరోపించుకొన్న ఉపాధ్యాయపాత్ర మరింతహాస్యాస్పదంగావుంది. ఇతరపార్టీలను విమర్శించే హక్కు దానికి లేదు

"రివిజనిస్టుల అడ్డం" అనే పేరుతో భారత కమ్యూనిస్టు పార్టీ మీద చైనా వాళ్ళు చేసిన దూషణలకు యస్. ఏ. డాంగే యింతకు ముందుయిచ్చిన సమాధానంలో ప్రస్తావించబడిన అంశాలు, చైనాకమ్యూనిస్టు పార్టీయొక్క పార్టీ జీవితానికి సంబంధించినవి. యీ వ్యాసంలో కూడా వ్యక్తం చేయబడినాయి —సం.]

నియమాలు కాదు, మావో సేటుంగ్ ఆదేశాలు

చైనా కమ్యూనిస్టుపార్టీలో యీ సమస్యలు నిర్ణయింపబడేది నియమాల ప్రకారంకాక, మావో సేటుంగ్ ఆదేశాలమేరకు అని, ప్రతి విషయమూ వ్యక్తం చేస్తున్నది. యుద్ధానంతరం కొంతకాలం, స్టాలిన్ బ్రతికివున్న రోజ్జాలో, మన పరిస్థితి కూడా ఇదే విధంగా వుంది.

ద్వితీయ యుద్ధానంతరం, పార్టీ మహాసభ జరిపే సమస్య మనపార్టీ కేంద్ర కమిటీ బాలిటికల్ బ్యూరోలో పదే పదే లేవనెత్తుతుంది. కాని పార్టీ మహాసభను వాయిదా వేయడానికి స్టాలిన్ అన్ని పద్ధతులూ వినియోగించినాడు. మహాసభ జరపడానికి పార్టీ సంసిద్ధంగా వుండింది. యావత్ యుద్ధానంతర పరిస్థితిదృష్ట్యా పార్టీ మహాసభ అవసరమైంది. అన్నిటికంటె ముఖ్యంగా, ఆర్థిక వ్యవస్థను పూర్వస్థితికి తీసుకరావడానికి, మరింత అభివృద్ధి చేయడానికి, పార్టీ మహాసభ అవసరమైంది. కాని, పార్టీయొక్క అత్యున్నత సంస్థ మహాసభ అనుమతి లేకుండానే ప్రణాళిక ఆమోదింపబడింది, అసగా పార్టీ సంప్రదాయాన్ని భంగపరచడం, పార్టీ ఆచారాలను మెరుగుపరిచడానికి తోడ్పడకపోవడం.

రెండు సందర్భాల్లో, పార్టీ మహాసభ జరపడానికి కేంద్ర కమిటీ పొలిటికల్ బ్యూరో నిర్ణయాలు చేసింది; నికరమైన తేదీలు కూడా నిర్ణయించింది, తరువాత, కేంద్ర కమిటీ నివేదికను సమర్పించడానికి తాను సిద్ధంగా లేనని, వమోభారం వలన నివేదిక సకాలంలో తయారు చేయడం తనకు కష్టమైపోయిందనీ, కనుక మరికొంత వ్యవధి కావాలనీ, కారణాలు చూపించి స్టాలిన్ మహాసభను వాయిదా వేయించగలిగినాడు.

తత్ఫలితంగా పార్టీ మహాసభ 1952 లో మాత్రమే జరిగింది. 1946-48 లో బాగా వీలు వున్నప్పటికీ జరగలేదు. వ్యక్తిపూజా విధానం ఒక్కటే, పార్టీ నాయకత్వంలో అది నిర్వహించిన పాత్ర ఒక్కటే, మహాసభ జరక్కపోవడానికి కారణం.

చైనా కమ్యూనిస్టుపార్టీలో యీ నాడే అటువంటిదే యేదో జరుగుతున్నదని అనుమానించవచ్చు. ఎన్ని చెప్పినా, ఆర్థిక అభివృద్ధి కొరకు వేసుకున్న ప్రథమ పంచవర్ష ప్రణాళికను వాళ్లుకూడా పార్టీ మహాసభలో చర్చించలేదు "మూడు యెర్రపతాకాల" విధానమూ, వ్యవసాయ సహకార సంస్థలను కండ్ల కమ్యూన్‌లకు పరివర్తన చెందడమూ, మహాసభ ఆదేశాలు లేకుండానే అమలులోకి వచ్చినాయి; అంతేకాదు, యింకా నజీవంగావున్న 1956 మహాసభ ఆదేశాలకు వ్యతిరేకంగాకూడా అమలులోకి వచ్చినాయి, మరొక నూతన పంచవర్షప్రణాళిక 1963 లోనే ప్రారంభంకావలసింది. కాని, ఇతోధిక ఆర్థికాభివృద్ధికి పథకం వేయడానికి మహాసభ జరపాలనే ప్రస్తక్తి యెక్కడాలేదు.

ఇంతకంటె తీవ్రంగా స్పష్టీకరించవలసిన విషయం మేమంటే, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికీ అంతర్జాతీయ విధానానికీ అంతరంగిక విధానానికీ సంబంధించిన చైనా నాయకుల నూతన పంథా, మార్క్సిజం లెనినిజంయొక్క ముఖ్య సిద్ధాంతాలను తిరుగదోడడంతో సమానమైన వాళ్ళ నూతన సిద్ధాంత పేదికా — యీ తిరోగమనం అంతా పార్టీని సంప్రతించకుండానే జరిగింది. మహాసభ జరపకుండానే జరిగింది. చైనా కమ్యూనిస్టు పార్టీ యొక్క గత మహాసభ నిర్ణయాలనూ ఉమ్మడిగా ఉన్న మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాంతాన్ని తిరగదోడడం మాత్రమేకాదు;అన్నిటికంటెముఖ్యంగా చైనా కమ్యూనిస్టుపార్టీ పట్లనే దాని సూత్రాలనూ దాని మహాసభల నిర్ణయాలనూ తిరగదోడడం.

కాబట్టి చైనా విచ్ఛిన్నక నాయకత్వంయొక్క సిద్ధాంతాలూ, ఆచరణలూ యే అంశాల మీద యే విధంగా చైనాపార్టీ మహాసభల నిర్ణయాల నుండి వైదొలగుతున్నదీ, యే నిర్ణయాలకు అవి యేవిధంగా వ్యతిరేకమైనదీ, పరిశీలించే ప్రయత్నం యే విధంగానూ చైనా కమ్యూనిస్టు పార్టీ ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కలిగించుటనే ప్రయత్నం కాదు. దీనికి, చైనా నాయకత్వం యితర పార్టీల వ్యవహారాల్లో మొరటుగా జోక్యం కలిగించుకోవడానికీ, స్వయావంలో గాని, స్వరావంలో గాని, యే విధంగానూ సాపత్యం లేదు.

అంతర్జాతీయ వ్యవహారాల్లో చైనా పార్టీ పంథాను తిరగదోడడం

చైనా కమ్యూనిస్టు నాయకులు మొరికంగా తిరుగు ముఖం పట్టడం, కమ్యూనిస్టు కార్మిక అంతర్జాతీయ సమావేశాలలోసమన్వయింపబడిన అంశాలను తన పార్టీ మహాసభచేసిన తీర్మానాలనూ తిరగదోడడం – యీ విషయాలను అంతర్జాతీయ సమస్యలకు సంబంధించిన సిద్ధాంతాల దృష్టితో పరిశీలించడం సులభంగా వుంటుంది.

చైనా కమ్యూనిస్టుపార్టీకి ఒక కార్యక్రమం అనేదిలేదు. ఇది చిత్రమైన విషయం. ఈముఖ్యమైన విషయంగురించి తరువాత చూసుకుందాం. కాని, 1956 లో ఎనిమిదవ మహాసభలో ఆమోదించిన పార్టీ నియమావళిలో ఉపోద్ఘాతంగా చిన్న "కార్యక్రమ స్థూల రేఖ" వుంది, "ప్రపంచ శాంతినీ, భిన్న వ్యవస్థలు గల దేశాలమధ్య శాంతియుత సహకారాన్నీ కొనసాగించే విదేశాంగ విధానాన్ని చైనా కమ్యూనిస్టుపార్టీ కోరుతుంది" అని యీ పత్రం వ్యక్తం చేసింది. అది ఆనాడు అంతర్జాతీయ వ్యవహారాలలో చైనా కమ్యూనిస్టుపార్టీ సాధారణ పంథా. శాంతియుత సహజీవనం యొక్క వ్యాఖ్యానం కూడా ఆనాడు అభిన్నంగానే వుండింది. అందువల్లనే, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 20 వ మహాసభ "శాంతియుత సహజీవనాన్నీ, అంతర్జాతీయ సహకారాన్ని, మరింత విస్తరింప జేయడానికి ప్రతిపాదనలు చేసి, అంతర్జాతీయ వైమనస్యాలు తగ్గించడానికి బాగా తోడ్పడింది." అని 8 వ మహాసభకు చైనా పార్టీ కేంద్ర కమిటీ సమర్పించిన నివేదికలో నొక్కి చెప్పినారు.

ఈ మహాసభ ఆమోదించిన సిద్ధాంతాలనే 1957 లోనూ, 1960 లోనూ జరిగిన మాస్కో కమ్యూనిస్టు పార్టీ మహాసభలకు వచ్చిన చైనా ప్రతినిధులు అవలంబించినారు. ఆ మహాసభలలో, యుద్ధమూ శాంతీ, శాంతియుత సహజీవనం, అంతర్జాతీయ రంగంలో వర్గ పోరాటం, ప్రపంచంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీలూ ఏకగ్రీవంగా ఒప్పుకున్న యీఅంశాలుగల పత్రాలమీద చైనాప్రతినిధులు సంతకాలు పెట్టినారు.

ఈ పత్రాలకు యెంతో భిన్నమైన సిద్ధాంతాలను, ప్రచురించడానికి యీనాడు 'జెన్‌మిన్ జిహ్పావో', (పీపుల్స్ డైలీ, రెడ్ ఫ్లాగ్) 'హూన్‌గ్సీ' సంపాదకులకు యెవరు అనుమతి ఇచ్చినారు?

సోవియట్ కమ్యూనిస్టుపార్టీకేంద్ర కమిటీ యొక్క బహిరంగ లేఖమీద (12_12_63 నాడు రాసిన) దుష్కీర్తి "అరవవ్యాసం" 'శాంతియుతసహగన్న జీవనాన్ని 'సోవియట్ యూనియన్ మొదలైన సోషలిస్టు శిబిరదేశాల అన్నింటి విదేశాంగ విధానాల సాధారణ పంథాగా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పరిగణించడం"నేరమని పరిహసించింది. ఇది సోదర సోషలిస్టుదేశాలనూ పెట్టుబడిదారీ దేశాలనూ సమానంగా చూసినట్లుబొస్తుందనీ, సామ్రాజ్యవాద వాంఛలకు యిది అనుగుణంగా వుందనీ, సామ్రాజ్యవాదుల దురాక్రమణ విధానానికీ, యుద్ధ విధానానికీ లోబడడమే ఇది అనీ, ప్రపంచ స్థాయిలో వర్గపోరాటానికి బదులు వర్గ సహకారాన్ని అనుసరించడమే దీని అర్థం అనీ, ఇంకా ఇంకా ఇలాగే, అవ్యాసం వ్యక్తం చేసింది.

సోవియట్ యూనియన్‌యొక్క అంతర్జాతీయ ఒప్పందాలకూ, వివిధ పెట్టుబడిదారీ దేశాలలోని వర్గ పోరాటానికీ, పరస్పర సంబంధం వుందని మావో సేటుంగ్‌కు ఒకప్పుడు ఒక మంచి అభిప్రాయం వుండేది. అంతేగాదు, చైనాలో యెవరూ దీనిని అపార్థం చేసుకోకుండా, అంటే 'జెన్‌మిన్‌జిహ్పావో' 'హూన్‌గ్సీ'ల మాదిరి అర్థం చేసుకోకుండా మావో చూసేవాడు.

పెట్టుబడిదారీ విధాన వ్యతిరేక పోరాటాల అంచనా

"ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిని విలువ గట్టడం గురించి" అన్న గ్రంథం (1946 ఏప్రిల్) లోని వివరణలలో, సామ్రాజ్యవాద దేశాలకూ సోషలిస్టు దేశాలకూ, ముఖ్యంగా సోవియట్ యూనియన్ అమెరికా బ్రిటన్ ప్రాన్సులకు, ఒప్పందాలు కుదరగల అవకాశాలను గురించి హెచ్చరికతో మావోసేటుంగ్ యీ విధంగా వ్రాశారు: "దీని అర్థం పెట్టుబడిదారీ దేశాలలోని ప్రజలు స్వదేశంలో రాజీపడాలనికాదు అన్ని దేశాల ప్రజలూ పోరాటం కొనసాగిస్తారు. పరిస్థితిని బట్టి యీ పోరాటం భిన్నరూపాలు ధరిస్తుంది."

పరిస్థితిని బట్టి భిన్నరూపాలు ధరించే పోరాటంగురించి యెంతబాగా చెప్పినారో చూడండి.

పోరాటరూపాలగురించి, పెట్టుబడిదారీ దేశాలలో సోషలిజానికి పరివర్తన రూపాల గురించీ ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలు 1960 ప్రకటనలో సమష్టిగా ఏకగ్రీవంగా యిలా అన్నారు:

"పెట్టుబడిదారీ విధానంనుండి సోషలిజానికి పరివర్తనచెందే రూపాలు భిన్నదేశాలకు భిన్నంగా వుండవచ్చు. కార్మిక వర్గమూ, దాని అగ్రభటమైన మార్క్సిస్టు లెనినిస్టుపార్టీ, సోషలిస్టు విప్లవాన్ని శాంతియుత పద్ధతులద్వారా సాధించడానికి ప్రయత్నిస్తుంది. ఇది కార్మిక వర్గ ప్రయోజనాలకూ, సమస్త ప్రజల ప్రయోజనాలకూ అనుగుణంగా వుంటుంది ... దేశం యొక్క జాతీయప్రయోజనాలకు అనుగుణంగా వుంటుంది. పీడకవర్గాలు ప్రజలమీద హింసాప్రయోగానికి పూనుకుంటే అప్పుడు సోషలిజానికి పరివర్తన శాంతియుతేతర పద్ధతిలోజరిగే అవకాశం వుంటుందని జ్ఞానకం పెట్టుకొని తీరాలి."

1958 మేలో జరిగిన రెండవ సమావేశములో చైనాపార్టీ 8 వ మహాసభ ఒక ప్రత్యేక తీర్మానం ఆమోదించింది. ఆ తీర్మానం మాస్కో ప్రకటననూ, శాంతి ప్రణాళికనూ ఆమోదించింది. యీ పత్రాలు "నేటి అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఒక నూతన దశ ప్రవేశపెట్టి సమస్త శ్రామిక ప్రజలకూ ప్రపంచంలోని సమస్త శాంతిప్రజాతంత్ర అభ్యుదయశక్తులకూ" అద్భుతమైన ఉత్తేజం యిచ్చినాయి" అని వెల్లడించింది.

కానీ, యీ అభిప్రాయాలనుండి వైదొలగడం, ముఖ్యంగా సోషలిజానికి పరివర్తనా రూపాలను ఘోరంగా దుర్వ్యాఖ్యానించడమూ, పరిస్థితితో సంబంధం లేకుండా బలాబలాల తారతమ్యంతో సంబంధం లేకుండా సాయుధ పోరాటరూపాలను హద్దులేకుండా ప్రచారం చేయడమూ, సాయుధ పోరాటమే ఏకైక మార్గమనీ "కార్మిక విప్లవానికి సార్వత్రిక నియమమ"నీ అనడమూ-యీ అన్నిటినీ చైనా కమ్యూనిస్టు పార్టీ పత్రం యేదైనా చట్టబద్ధం చేసిందా? ఈ నియమం మొక్క పర్యవసానంగా పెట్టుబడి దారీ దేశాల కమ్యూనిస్టు పార్టీల వ్యవహారాలలో మొరటుగా జోక్యం కలిగించుకొని ఆ పార్టీలు సాయుధ పోరాటం ప్రారంభించాలని డిమాండు చేయడమూ ఆ పార్టీలు యీ డిమాండుకు అభ్యంతరం తెలిపినపుడు ఆ పార్టీల నాయకులను "చిట్టెలుకల వంటి పిరికి పంద"లనీ "గువ్వలవంటి అల్పు"లనీ పేర్లు పెట్టడమూ, – వీటిని చైనా కమ్యూనిస్టు పార్టీ పత్రం యేదైనా చట్టబద్ధం చేసిందా?

ఇది యే విధంగానైనా మాస్కో మహాసభల యొక్క, లేదా చైనాపార్టీ 8 వ మహాసభల యొక్క మాటలకు గానీ, అర్థానికిగానీ ఉద్దేశానికి గానీ అనుగుణంగా వుందా? అణుమాత్రం కూడా అనుగుణంగా లేదు.

అమాటకొస్తే చైనాలో కూడా యిది మనుగుడో లేదు, అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీల మహాసభల ప్రకటనలోనూ స్టేటుమెంటులోనూ ప్రధాన సమస్యలమీద చేయబడిన సూత్రీకరణలను "పునః పరిశీలించి దోష పరిహారణ" చేయానని (అంటే తిరగదోడడం తప్ప మరేమీకాదు) 'జెన్‌మిన్ జిహ్పావో', 'హూన్ గ్సీ' వ్యాసాలనుండి). గత మార్చి 31 వ తేదీనాటి 8 వ వ్యాసంలో నేరుగానే డిమాండు చేసింది.

నిరాయుధీకరణ గురించీ అణ్వాయుధ పాటవపరీక్షల అంతం గురించీ చైనా నాయకుల వైఖరి యిదేవిధమైన రూపాంతరం 1958 లో పొందింది. రెండవ సమావేశంలో చేసిన నిర్ణయాలలో చైనాపార్టీ 8వ మహాసభ స్పష్టంగా నిర్దిష్టంగా యిలా వ్యక్త చేసింది:

అణ్వాయుధ పాటవ పరీక్షలు మొదట ఆపివేసింది సోవియట్ యూనియన్, కొరియా నుండి చైనా స్వచ్ఛంద ప్రజా సైనికులను ఉపసంహరి చుకోడానికి కొరియా ప్రజారిపబ్లిక్కు ప్రభుత్వమూ మనదేశ ప్రభుత్వమూ కలిసి నిర్ణయించినాయి, శాంతిని నెలకొల్పడానికి సోషలిస్టు శిబిర దేశాలు కాయకష్టులు ప్రయత్నిస్తాయని యీ వాస్తవాలు ప్రపంచ ప్రజలకు తెలియజేస్తాయి. కాని అమెరికా సామ్రాజ్యవాద అధ్వర్యాన వున్న దురాక్రమణ తత్వ పూరిత కూటమి ప్రపంచ ప్రజల శాంతి వాంఛలను యింకా అవమానిస్తూనేవుంది. అణ్వాయుధ పాటవ పరీక్షలను, ప్రభుత్వాన్నీ. ఆపివేయడానికి యింకా నిరాకరిస్తూనే వుంది. ఆయుధాలను తగించడానికి కొరియానుండి తమ సైన్యాలను ఉపసంహరించుకోవడానికి యింకా నిరాకరిస్తూనే వుంది. శిఖరాగ్ర సమావేశం వాయిదా వేయడానికి చేతనైనంతా చేస్తూనేవుంది."

అనగా 1958లో పాటవ పరీక్షలను సోవియూనియన్ ఏకపక్షంగా నిలిపివేయడంకూడా "శాంతిని నెలకొల్పడానికి సోషలిస్టు శిబిర దేశాలు కాయకష్టుల ప్రయత్నిస్తున్నా"యన్న వాస్తవానికి నిరూపణగా అంచనావేయబడింది. ప్రజల శాంతి వాంఛలను అవమానించినందుకు దురాక్రమణ తత్వపూరిత వర్గాలు విమర్శింపబడినాయి. దేనికైతే తమ అనుకూలమని చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రకటించిందో ఆ అణుపాటవ పరీక్షల పాక్షిక నిషేధాన్ని యిప్పుడు "అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగి పోవడ"మనీ, "అణ్వాయుధాలమీద మూకుమ్మడి గుత్తాధికారాన్ని స్థిరపరచుకునే" ప్రయత్నమనీ, అంటున్నారు. ('జెనిమిన్ జిహ్పావో', 'హూన్ గ్సీ' వ్యాసాలనుండి). అణుపాట పరీక్షలు మానవజాతికి యిప్పుడు తక్కువ హానికలిగిస్తున్నాయా లేదు, మార్పు చెందింది యేదంటే చైనా నాయకుల వైఖరి. వాళ్ళవైఖరి 8 వ మహాసభ అభిప్రాయానికి పూర్తి వ్యతిరేకంగా మారింది. కాని దీన్ని గురించి పార్టీకిగానీ, అత్యున్నతసంస్థబనీ పార్టీ మహాసభకుగానీ, తెలియ జేయడం అవసరమని కూడా వాళ్లు అనుకోవడంలేదు.

రివిజనిజం ఆరోపణను యితర్లమీదికి నెట్టే ప్రయత్నం

ఈ విధంగా చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకులు కమ్యూనిస్టుపార్టీల సమష్టి పత్రాలలోని సూత్రీకరణలనూ అంతర్జాతీయ వ్యవహారాలను గురించి

(మిగతా 4 వ పేజీలో)

వలసిన బాధ్యత పరిత్యాగం నిజంగా యింతగా బండబారిపోయిందా?

నియమావళిని యెందుకు అనుసరించడం లేదో, మహాసభలు యెందుకు జరపడంలేదో, పార్టీకి వివరించవలసిన అవసరం వున్నట్లు క

సినిమా

సురేష్ ప్రొడక్షన్సువారి "రాముడు - భీముడు"లో
రాముడుగానూ, భీముడుగానూ ఎన్. టి. రామారావు.

వినోదవంతమైన చక్కని చిత్రం

"రాముడు - భీముడు"

గత సంవత్సరం విడుదల అయిన తెలుగు చిత్రాలలో, మొదటి తక్కిని వినోద చిత్రం సురేష్ ప్రొడక్షన్సువారి "రాముడు - భీముడు". శ్రీ ఎన్.టి. రామారావు ద్విపాత్రాభినయం మొదటిసారిగా చేసిన చిత్రంకూడాయిదే కావడం ఒక విశేషం. ఒకపాత్రలో రామారావు ఎంతో మెతకతనాన్ని, అమాయకత్వాన్ని; మరొక పాత్రలో మంచి పుష్టిని, చలాకీతనాన్ని చూపిస్తారు. ఈ పాత్రల స్వభావం పరిణత చక్కగా వ్యక్తపరచటానికి వీలయ్యే విధంగా, నాయికలుగా ఎల్. విజయలక్ష్మి, జమునలు తమ పాత్రలను నటించారు. మొత్తంపైన ఈ నాలుగు పాత్రలూ కథను కీలకం. పురుష పాత్రలు రెండూ వినోదం యివ్వగా, స్త్రీ పాత్రలు రెండూ కథను రసమయం చేశాయి.

ఒకే రూపం కలిగిన రెండుపాత్రలు గల కథలలో సహజంగా మంచి వినోదం యిముడుతుంది. కథ జరుగుతుంగా ప్రేక్షకులకు దాని నిజస్వరూపం తెలుసుకోవాలనే వేగిరపాటు రేగుతుంటుంది. మధ్యలో నాయికల సంగీత నృత్యాలు హాయిగొల్పుతుంటాయి. ఇలాంటివన్నీ మంచిజనరంజకచిత్రంగా తయారు చేశారు దర్శకుడు శ్రీ చాణక్యగారు.

'ఇద్దరుమిత్రులు' ద్విపాత్రాభినయం కలకథే. అయినా అందులో ఆ "ఇద్దరుమిత్రులు" తమలోతాము ఒడంబడి ఒకరు మరొకరుగా వ్యవహరిస్తారు. అందువల్ల వేగిరపాటుకు వీలు లేదు. ఇందులో రాముడెవరు? భీముడెవరు? అనేది ఆఖరువరకు ప్రశ్నగానే వుంటుంది. తాము ఎవరు ఎవరో అసలు వాళ్ళిద్దరికే తెలియదు. ఇది ఈరెండు పాత్రల నటనను రుచి వంతం చేసింది.

రామారావు (ఎన్. టి. రామారావు) శివపురం జమీందారు చిన్న. చాలా మెతకతనం మనిషి. అందుకే రాముడు అయ్యాడు. తల్లి, తండ్రి యిద్దరూ పోయారు. తండ్రి చేసుకున్న రెండవ భార్య (సూర్యకాంతమ్మ). ఆమె తమ్ముడు పానకాలరావు (రాజనాల) ఆస్తిపై అజమాయిషీచేస్తూ, అపహరించటానికి తయారుగావుంటారు. రాముని అక్క సుశీల పానకాలరావుకు భార్యే అయినా ఆమెకూడా, తన భర్త వారడా దెబ్బలుండి తమ్ముణ్ణి తన్నలేని అశక్తురాలు.

రాముడికి పెళ్ళిచేసి, ఆ విరంగా పరికొంత డబ్బు కొట్టేయాలని పానకాలరాప యత్నం. మద్రాసులోని రంగనాథం (రంగారావు), తన కూతురు లీల (జమున) తో సహా వచ్చి రాముణ్ణి చూడటానికి వస్తారు. రాముని బాలకం లీలకు నచ్చలేదు. చదువుకున్న పిల్ల అందే రాముడికి భయమేసి,

ఇదే సమయంలో తన పేర కొంతఆస్తిని వ్రాయించుకోనేందుకు పానకాలరావు ఏర్పాట్లు చేస్తాడు. ఇదంతా చూసి రాముడు భయపడి పుణ్యక్షేత్రాలు పారిపోయాడు.

భీమారావు (ఎన్. టి. రామారావు) హుంచి నటుడు. తల్లికి ఒకే కొడుకు; అందరూ భీముడు అంటారు. సినిమా ఎక్స్ట్రాలో భీముడు తల్లిహుటాచేసుకుంటూ మద్రాసుకు పారిపోయాడు.

షూటింగ్ కొరకు వచ్చిన లీల హాండ్ బ్యాగును కొట్టేసిన ఒకరౌడీని, భీముడు తన్ని ఆమెచే ఆమెకిస్తాడు. భీముణ్ణి రాముడను కుని లీల సంతృప్తిపడి యింటికి తీసుకెళ్లటంది. భీమునికి ఇదంతా రొటీన అర్థం కాకపోయినా అలా కనపడనీయక, తదనుగుణంగా మెలగుతుంటాడు.

రాముణ్ణి చెదిరేయత్నంలో పానకాలరావు వచ్చి రాముడనుకొని భీముణ్ణి లాక్కొని వెళ్ళాడు. సంభాషణలద్వారా దర్శకుడు చూపించిన భీముడు రాముడుగా ఒక్కడి ఎరిస్థితులను చక్కని పరచ నిశ్చయించాడు.

పారిపోయిన రాముణ్ణి కొందరు గ్రామస్థులు భీముడనుకొని, అతనితల్లి వెంకమ్మ (సూర్యాంధ్రదేవి) కి అప్పగిస్తారు. మాతృవాత్సల్యంతో తల్లిగారేక రాముడు, రాముడేనని అంగీకరిస్తాడు.

ఇదే సమయంలో భీముని లీలతో తన వివాహాన్ని ఏర్పాటుపాటు ఏకో పాసుమాసి పెళ్ళిదాయిపేస్తారు.

పనులేని కాలంలో నాగార్జునసాగర్ పనులకు వెళ్ళిన రాముని కి. అక్కడ పనిచేసే శాంత (ఎల్. విజయలక్ష్మి) అనే అమ్మాయికి పరిచయం అయింది. అది క్రమంగా ప్రణయంగా మారింది.

విహారార్థం నాగార్జునసాగర్‌కు వచ్చిన రంగనాథం, లీల, దీన్నిచూసి అనుమానిస్తారు. ఏకాంత వాయిదాకోరింది యింపుకా అని లీల నిందిస్తుంది. తానెవ్వరు అలావాగ్దానమీయలేదని రాము దంటాడు. దీంతో అవతల శాంతకుకూడా రాముడు జమీందారుకొడుకని, అతనికింత పెద్ద సంబంధం తయారుగా వుందనీ తెలిసి, తనను నమ్మించి మోసగించినందుకు ఆలుగ వహిస్తుంది.

ఆ స్థితి కొందరవడుతున్న పానకాలరావుకూ, భీమునికీ సిగపట్ల గోత్రం వరకూ వచ్చింది. "పిల్లిహన అయిన రాముడేనా వీడు?" అని పానకాలరావు భయపడ్డాడు.

పానకాలరావు ఉక్రోషంతో వేరే కాపురం పెట్టాడు, ఇంకా తన వునికి మంచిది కాదనుకొన్న భీముడు, తాను రాముడుకాదని అక్కడ వ్రాసి వెళ్ళిపోతాడు.

పానకాలరావు వెంటనే భీముని హత్యకై రౌడీలను పంపాడు, రైతులభూమి హక్కు తగాదా మూలంగా రాముడు కూడా అదే సమయంలో యింటికొస్తున్నాడు.

తర్వాత భీమయ్యింది? రాముడెవరు? భీముడెవరు? వారి సంబంధం ఏ మిటి? వారిని ప్రేమించినఅమ్మాయిలకూ వారికీ ఎలా వివాహమయింది? అదీ అసలు విషయం. వేగిరపాటు పడే మనస్సు ఆ పాత్ర సన్నివేశంలో "అమ్మయ్య" అని ఊపిరి పడుచుంది. మీరెలాగూ చూస్తారుగదా?

నాగార్జున సాగర్‌లోని వివిధ నిర్మాణ భాగాలను పాటలోపాటు అన్నయ్య చక్కగా చిత్రీకరించారు.

రాముడుగాకుండే, భీముడుగా రామారావు హుంచి హుషారుగా వున్నాడు. ఇటీవలి ఆయన చలాకీగా నటించిన "ఇద్దరుమిత్రులు"లో కంటే కూడా ఈ పాత్రలో రామారావు చురీపలాకీగా నటించారు. దీనికి తగినట్లే లీలగా జమున వచ్చారంగా అందాలు చిందించింది.

"తళుకు తళుకుమని గలగల సాగే తరుణీ యిటురావేమే" పాటకు విజయలక్ష్మి హుషారైన నృత్యం చేసింది. అసలే నర్తకి; పైన ఇన్నుకు నటిగా, ఈరెండువిద్యలూ మేళవించింది.

హాస్యం గురించి చేదుగా కొంత చెప్పక తీరదు. రేలంగి రమణారెడ్డి, రేలంగి, హాస్యం అల్లుళ్లుగా బాగా నవ్వించారు. అయితే దీనికి చాలవరకు హాస్యరాజు రమణలోని హాస్యంతో ద్విపడింది. పూర్వం సావిత్రి చిత్రంలోని "తగునా యిది జనకా", "పోబాల బామ్మకూ" బాటలో వారి పాటలకు సాధారణ ప్రేక్షకులు పిలగబడి నవ్వితే, పై తరగతు లకు కూడా ఊపిరుని నవ్వులు తప్పలేదు. ఇప్పుడుగా రేలంగి, గిరిజ "సిగరెట్టు"పై పాడిన పాటకు నవ్వనివారు లేరు.

నారాయణరెడ్డి కలంలో శృంగార రసం పొంగని అందరికీ తెలిసిందే. "తెలిసిందిలే తెలిసిందిలే నెలరాజ - నీరూపు తెలిసిందిలే ..దెలి చూపు నీపైన నిలిచిందిలే" "అదే అదే అదేనా అంటా తెలియకున్నదీ, ఏదోలాగు మనసు లాగుచున్నదీ" "తళుకు తళుకుమని గలగలసాగే" పాటలు అలాంటివే.

పెండ్యాల సంగీతం బాగా తగినట్లుగా తగినట్లే వుంది.

"సుందరుడేలే" "రోజుమారాయి" "కలిగి యుంటే కలదు సుఖం" "కాస్కోబాబూ" పాటలు పటి సమయోచితమైన, తూచినట్లు పాటలు నిర్మించిన శ్రీ చాణక్యగారు ఈపాటలన్నింటికీ చక్కని చిత్రం తీసి, ఇలాంటి బాటలో బాగ తమ నైపుణ్యం చూపారు.

[illegible] లో ప్రయాణ[illegible]
[illegible] విదేశీయులకు ప్రత్యేక [illegible]
[illegible] కలిగిస్తూ రిజర్వు [illegible]
[illegible] ప్రత్యేక [illegible]
[illegible] "మాగ మనసులు"
[illegible] చిత్రం తీసి, ఇలాంటి
[illegible] చూపారు.

సినిమా రంగాన్ని గుప్పెట్లో పెట్టుకున్న పెట్టుబడివిధానం

కళాభినివేశంకల నిజమైన ప్రతిభాశాలురు పైకిరాలేని భయంకరస్థితి

తయారవుతూవున్న చిత్రాలు ప్రదర్శింప బడాలంటే అవి ఫిల్ము రంగంలోని గుత్తపెట్టుబడిదారుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడవలసిన అవస్థ పట్టింది. తయారైన చిత్రం యెంత వాస్తవమైనదైనప్పటికీ, అద్భుతరస కరమైన దైనప్పటికీ యీ పెట్టుబడిదారుల ప్రాపకంవుంటేనే తప్ప అది బయటపడే యోగ్యతను నోచుకోదు. ఈ గుత్తపెట్టుబడిదారుల వ్యాపారం మూడు శక్తులచేత నడపబడుతూ వుంది.

మొదటిది: ఫిల్ము ఎగ్జిబిటర్లు (ప్రదర్శకులు). వారిని పెద్ద మొత్తాలరాబడి కోరిక. అలాగే వారు పెద్ద మొత్తాలను గ్యారంటీగా పొందుతారు కూడ. రెండవది: డిస్ట్రిబ్యూటర్లు. వీరు ఫిల్ముప్రొడక్షన్ మీద అన్ని విధాల పెత్తనం వహిస్తూ, తాము చెప్పిన ప్రకారం చిత్రాన్ని తయారు చేయాలంటారు. మూడవది: ఫిల్ము ప్రొడ్యూసర్లు. వీరు డిస్ట్రిబ్యూటర్ల కనుసన్నలలో వుండి, ఫిల్ము తయారీకిగాను వారిదగ్గరనుండి అడ్వాన్సు పొందుతారు. ఇందుకు ప్రతిఫలంగారాయర్లీలను పెద్ద మొత్తాలను వడ్డీగా డిస్ట్రిబ్యూటర్లు పొందుతారు.

ఉదాహరణకు కలకత్తాను తీసుకొందాం. కలకత్తాలోను, దాని పరిసరాలలోను 8 స్టుడియోలు వున్నాయి. వాటిలో 4,000 మంది టెక్నీషియన్‌లు పనిచేస్తున్నారు. వాస్తవంగా చిత్రాన్ని తయారు చేసేది వీరేఅయినా, వీరు ఫిల్ము ఎగ్జిబిటర్సు, డిస్ట్రిబ్యూటర్ల దయాదాక్షిణ్యాలమీద ఆధారపడవలసి వస్తున్నది. అలాగే చాలమంది డైరెక్టర్లు, డిస్ట్రిబూటర్లు ఎగ్జిబిటర్ల చేతులలో కీలుబొమ్మలుగా వ్యవహరించవలసివస్తున్నది.

ప్రసంద ప్రఖ్యాతి గడించిన "పథేర్ పాంచాలి" చిత్రంగురించి మన కందరికి తెలిసిందే. దాని నిర్మాత, దర్శకుడు సత్యజిత్‌రాయ్ అభిరక్షణంలో బెంగాల్ ప్రభుత్వం కలుగజేసుకొని ఆర్థికంగా సహాయం చేసిపుండకపోతే మనం ఆ చిత్రాన్ని చూసి వుండేవారమేగాడు. సత్యజిత్‌రాయ్ తదువాత ఫిల్ములు మొదలిడి పుండేవీగాడు. ఆయన ఉన్నత శిఖరానికి చేరి వుండేవాడు గాడు.

ఈ బడా పెట్టుబడిదార్ల దయాదాక్షిణ్యాలకు నోచుకోని "నాగరిక్" అనే బెంగాలీ చిత్రం 8 సంవత్సరాల నుండి అజ్ఞాతవాసంలో పడి వుంది. ఫిల్ముప్రొడక్షన్స్‌లోను, డైరెక్షన్‌లోను అనుభవం గడించిన రిత్విక్ ఘటక్ దీన్ని తయారుచేశాడు. ఈ మధ్య తయారైన "సువర్ణరేఖ" బెంగాలీ చిత్రం గుత్తవ్యాపారుల చేత నిషేధించబడింది.

పై రెండు చిత్రాలకు పట్టినగతే "తేరో నాదిర్ పారే" అనే మరో బెంగాలీ చిత్రానికి

శ్రీ ఏ. వి. రమణయ్య

గూడా పట్టింది. దీన్ని బారిన్ షా అనే యువకుడు తయారుచేసి డైరెక్షన్ చేశాడు. ఈఫిల్ము తయారీకి కావలసిన మొత్తాన్నంతటిని అతడే భరించాడు.

బారిన్‌షా అనేక సంవత్సరాలు విదేశాలలో-ముఖ్యంగా ఇటలీ, ఫ్రాన్సు దేశాల్లో-మంచి అనుభవజ్ఞులైన డైరెక్టర్ల దగ్గర నూతన ఫిల్ము కళను అభ్యసించారు. చార్లిచాప్లిన్‌ను ఆదర్శంగా పెట్టుకొన్న వ్యక్తి.

బారిన్ షా తయారు చేసిన ఫిల్మును ప్రదర్శించటానికి ఏ ఎగ్జిబిటర్లుగాని, డిస్ట్రిబ్యూటరుగాని ముందుకు రాలేదు. గ్యారంటీ మొత్తాన్ని అతడొక్కడే అనుభవించడానికి వీరంగీకరించరు; ఇది ప్రధానమైన అభ్యంతరం. తెలుస్తున్నంతవరకు చిత్రం మంచి ఉన్నత శ్రేణికి చెందినది. ఈ చిత్రం నాలుగు సంవత్సరాలనుండి రేకుపెట్టెలలో దుమ్ముకొట్టుకుపోయి మూలుగుతూవుంది.

ప్రదర్శించటానికి తగినన్ని థియేటర్లు లేవా అంటే ఒక కలకత్తా నగరంలోనే 100 థియేటర్లు వున్నాయి. ఒక పశ్చిమ బెంగాల్ లోనే సంవత్సరానికి 350 చిత్రాలు విడుదల పుతూవుంటే, అందులో 200 చిత్రాలు విదేశీ చిత్రాలయితే, 40 మాత్రమే బెంగాలీ చిత్రాలు.

ఇక దక్షిణాదికి వద్దాం. బాలచందర్ "బొమ్మై" అనే తమిళ చిత్రాన్ని స్వయంగా తయారు చేశాడు. అయనే ఆ చిత్రాన్ని డైరెక్టుకూడ చేశాడు, అది మంచి సస్పెన్సుతో గూడినచిత్రం.అది దెస్వారై సంవత్సరంనుండి విడుదలకు తయారుగావుంది. ఏ డిస్ట్రిబ్యూటరూ దాన్ని తీసుకోవటంగాని, ఏ థియేటరైనా ప్రదర్శించటంగాని యింతవరకు జరుగలేదు. కారణం ఈ చిత్రంలో అందరూ కొత్త నటులే: అందుచేత చిత్రానికి యెక్కడ డబ్బురాకుండా పోతుందేమోననే భయం.

ఈయన డైరెక్టుచేసిన అందనాళ అనేచిత్రం అందరిచేత ప్రశంసింపబడింది. ఆ చిత్రంలో మచ్చుకు ఒకపాటగూడలేదు. బాలచందర్ తన 22 యేటనే డైరక్షన్‌లో మంచి అనుభవం సంపాదించాడు. 23 వ యేటనే "యన్ కళవన్" అనే తమిళ చిత్రాన్ని డైరక్టు చేశాడు.

మూడైన సంవత్సరాల క్రితం తమిళంలో 'సీతా కల్యాణం' విడుదలైంది. అందులో అతని కుటుంబమంతా నటించింది. ఆ చిత్రంలోని రావణుని దర్బార్ సీనులో బాలచందర్ కంజీరా వాయించాడు. అప్పటికి అతనివయసు 7 సం॥ రాలే, అయినా, సంగీతంలో ప్రావీణతను, సినిమా కళలో అనుభవాన్ని సంపాదించాడు. అతడు తదువాత "కామదేనువు", "ఒవ్వళ్ళంగ" చిత్రాలలో నటించాడు. వీణ వాయించటంలో మంచి నిపుణుడు. అనేక కచేరీలను గూడ చేస్తూ వుంటాడు.

ఆయన తన చిత్రానికి కొత్త నటులను ఎన్నుకోటం, అటువంటి చిత్రాలను డైరెక్టు చేయటాన్ని గురించి యిలా అంటాడు.

"కొత్త నటులు కావాలి. కొత్త రావాలి కావాలిఅంటాను. అయితే, నామాదిరి కృషిచేసే వారికి తగిన ప్రోత్సాహం యివ్వటంలేదు వెనకాడుతారు. సాధారణమైన నటీనటులను యెన్నుకొని చిత్రాన్ని తీస్తారు. సొమ్తర్థం చూపటంలో వారు యెవరికీ తీసిపోరు. సరైన అవకాశం కలిగించితే, వారు అద్భుతంగా నటించ గలుగుతారు. నా పంటివాడు పెద్దపెద్ద తారాగణానికి పెద్దపెద్ద మొత్తాలను యిచ్చి దరిదాపే స్థితిలోలేడు. అంతేగాదు.చిన్న నటులతో కృషిచేయుట మంచే నాకెంతో ఆనందం. వారుకూడ మనతో యోకీభవించి హృదయ పూర్వకంగా నటిస్తారు. పెద్దతారగణంతో గూడిన చిత్రాలనుడైరక్టు చేయటానికినే నెప్పుడూ తయారే అయితే, నాస్వంత చిత్రాన్ని తయారు చేయటానికి మాత్రం కొత్తనటులను యెన్నుకొంటాను."

సినీమారంగంలోని ఆర్థిక పరిస్థితి చాల భయంకరమైందంటాడు బాలచందర్. వ్యాపారకుటుకులు తనకు తెలియవని, తానొక కళాకారుడనని, చిత్రాన్నితీసి దాన్ని ప్రజలకు ప్రదర్శించలేని స్థితిలో పడినందుకు చాల విచారిస్తున్నా నంటాడు ఆయన.

ఉత్తమ కళాకారులు తమ ఆశయాలతో నిర్మించిన ఉత్తమ చిత్రాలు, ఫిల్మురంగాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొన్న గుత్త పెట్టుబడిదార్ల ఆధిపత్యంమండి బయటపడే మార్గంలేదా? ఉంది. అందుకు ఫిల్ముప్యాపారంలో అక్కడక్కడా వున్న ప్రజాస్వామికశక్తుల ఐక్య ఉద్యమం. ఫిల్ము ప్రేమికులు ముందుకురావాలి. అప్పుడుగాని పైన పేర్కొన్న చిత్రాలు వెలుగులోనికిరావు.

ప్రదర్శనానికి అన్ని విధాలా తెలిసినా తెలియనట్లుగానే నటిస్తూవుంది. మారిన ప్రజాస్వామిక శక్తుల సహకారంతో ప్రభుత్వం ఫిల్ము వ్యాపారంలోని యీ బడా పెట్టుబడిదార్ల సంకెళ్ళను త్రుంచుకొట్టి సినిమాకళను సినీమా పరిశ్రమను అభివృద్ధి చేయాలని ఆశిస్తున్నాం.

ఎం. కె. ప్రొడక్షన్సు "అప్-కి-పర్ ఛాయియా"లో సుప్రియాచౌదురి, ధర్మేంద్ర

అప్-కి-పర్ ఛాయియా

'ఎవరు చేసే మంచిపెద్దలు - లేక పాపపుణ్యాలు — వారిని నీడవలె వెంబడిస్తాయి" అనే విశ్వాసం ఆధారంగ దర్శక, నిర్మాత శ్రీ మోహన్‌కుమార్ "అప్-కి-పర్-ఛాయియా" చిత్రాన్ని నిర్మించినట్లుంది.

విశ్వాసం సంగతి ఏది ఏమయినా తల్లి దండ్రులు తనపట్లనెరవేర్చిన అపారమైనప్రేమ, త్యాగాలను మరచి, అవరణలో కృతఘ్నుడుగా మెలిగిన; తల్లి దండ్రులపట్ల నర్వదా కృతజ్ఞుడుగా మెలగిన యిద్దరు కుమారులు ముఖ్య పాత్రలుగా ఈ కథరూపొన్నారు.

బలదేవ్ (సురేష్). తన్ని (ధర్మేంద్ర) యిద్దరూ, సాధారణ కుటుంబీకుడైన లాలా దినానాథ్ (నజీర్ హుసేన్) కుమారులు) ఇల్లు తాకట్టుపెట్టి బలదేవ్‌ను ఎం. బి. బి. ఎస్. చదివించారు. ప్యాసవగానే అతనికి. అదివరకే స్నేహితురాలైన పెద్దయింటిపిల్ల రేఖ (శశికళ) రో వివాహమౌతుంది. క్రమంగా అతని రేఖ కనుసన్నలలో మెలగే పిల్లిహుసగా మారాడు. తల్లిదండ్రులను పూర్తిగా నిర్లక్ష్యం చేశాడు.

తన్ని, అదే గ్రామంలోని వైద్యుని

నిర్మాణం: ఎం. కె. ప్రొడక్షన్సు
నిర్మాత, రచయిత, దర్శకుడు:
మోహన్‌కుమార్
పాటలు: రాజా మెహద్దీ అలీఖాన్
మాటలు: సర్వార్ శైలాన్
కళ: ఆదేశ్‌టారాయ్
నృత్యం: సత్యనారాయణ్
సంగీతం. మదనమోహన్
ఫొటో: కె. హెచ్. కపాడియా
నేపథ్యగానం: లతామంగేష్కర్,
మహమ్మద్‌రఫీ, ఆశాభోస్లే
విడుదల: అపరాజిత
నటీనటులు. ధర్మేంద్ర, ఎఫ్రిమా చౌధురి. శశికళ, సురేష్. నజీర్‌హుసేన్, మదన్‌పురి, లీలాచిట్నీస్, రాజు, ఓంప్రకాశ్, విజయలక్ష్మి, ముంతాజ్ బేగం మొదలగువారు.

ఇక్కడ యిల్లు బాగోగుల్లుకొన్న చింతతో ప్రముఖుడైన దినానాథ్, రసాయన ప్రయోగాలలో కన్నులు బోగొట్టుకుంటాడు. రోగిష్టి భార్యకో గ్రుడ్డివాడయిన అతడు విడిలేక పెద్ద కొడుకు మదన జేరాడు. కోడలి సూటిపోటి మాటలువిని విని కడకు విరక్తుడయ్యాడు. ఎక్కడికోవెళ్ళాడు. భార్య పోయింది.

తన కొడుకు రోగగ్రస్తుడవడంతో రేఖకు మాతృ హృదయం తెలుస్తుంది. కృతజ్ఞుడైన బలదేవ్ కళ్లు, తుడ్చునిచే తెవబడ్డాయి. అంత అనుభవం తర్వాత వారంతా దినానాథ్‌ను చేరదీశారు.

ఆశా బన్నీల పెండ్లి జరిగింది.

లలితకారి కూతురుగా, గర్వం మూర్తీభవించి కిట్టు మూడుబోలున పాత్రను శశికళ చాలా బాగా పోషించింది. ధర్మేంద్ర, ఎఫ్రిమా చౌధురి అందాల జంటగా నటించారు.

లతామంగేష్కార్, ఆశాభోస్లే, మహమ్మద్‌రఫీ పాటలు బాగా వున్నాయి.

శక్తి ఫిల్మ్సువారి "కాశ్మీర్-కి-కలి"లో కాశ్మీర్ కన్యల నృత్య దృశ్యం.
ముందుభాగంలో చంపాకలి (శర్మిలాటాగోర్).

"కాశ్మీర్ - కి - కలి"

కళాతకంటే, కాశ్మీర్ సౌందర్య ప్రదర్శనే ఈ చిత్రానికి ముఖ్యాంశం. గలగలమని మృదుసంగీతం పాడుకొంటూ ఎత్తయిన దనత శిఖరాలనుండి క్రిందివస్తున్న సెలయేరులు, స్వచ్ఛజలపూర్ణమైన సరస్సులు, పొడుపూగా పెరిగిన దేవదారు తరువులతోపాటు, వివిధ పుష్పజాతులతో సింగారించుకొన్న ఆ ప్రకృతితో, సంప్రదాయకమైన ప్రాంతీయ దుస్తులలో కాశ్మీర్ కన్యగా శర్మిలాటాగోర్, తన ప్రియుడు రాజీవ్ (షమ్మీకపూర్)తో కలిసి జరిపిన విహారాలు కాశ్మీర్ సౌందర్యం చిత్రించటానికి బాగా తోడుపడినాయి.

ఈ నెల 22 న విడుదల అయిన "కాశ్మీర్-కి-కలి" (కాశ్మీర్ మొగ్గ) చిత్రాన్ని ఈ నెల 19 వ తేదీన విజయవాడ శేషమహల్‌లో వత్రికా విలేకరులకు ప్రీవ్యూయిచ్చారు.

రాజీవ్ (షమ్మీకపూర్) కోటీశ్వరుడు. యువకుడుగా అప్పటి భాధ్యతలు తెలియనివాడు. తన మిత్రుల పవివాకీ, మిత్రుల వార్షికోత్సవం సందర్భంగా రు 5 లక్షల లోనన్‌ను ప్రకటించాడు. అతనికి త్వరలోనే పెండ్లిచేయాలని తల్లి రాణీమా, మిత్రుల మేనేజర్ శ్యామ్‌లాల్ (మదన్‌పూరి) నిర్ణయించారు. బాలమంది కలవారి ఆడపిల్లలు 'పెండ్లిమాపులకు' పిలిపించబడ్డారు. రాజీవ్ వారందరిని తిరగగొట్టి కాశ్మీర్‌కు వెళ్ళిపోయాడు.

అక్కడ తమ కుటుంబానికి చెందిన ఒక

నిర్మాణం; శక్తి ఫిల్మ్సు
నిర్మాత, దర్శకుడు · శక్తిసామంత
కథ, స్క్రీన్‌ప్లే: రంజన్‌దోస్
సంగీతం: ఓ. పి. నయ్యార్
మాటలు: రమేష్‌పంత్
పాటలు: ఎస్. హెచ్. బీహారి
ఛాయ · వి. యన్, రెడ్డి
కళ: శాంతిదాస్
నృత్యం: సూర్యకుమార్
నేపథ్యగానం: ఆశాభోస్లే,
మహమ్మద్ రఫీ
విడుదల. పూర్ణా
నటీనటులు: షమ్మీకపూర్, శర్మిలాటాగోర్, ప్రాణ్, అనూప్‌కుమార్, ధూమల్, నజీర్‌హుసేన్, మదన్‌పురి, సుందర్, సద్యాదేవి, పద్మలత, సుజాత, సీత, పద్మాచవన్, అరుణ, హమీదా మొదలగువారు.

ఇంద్ర భవనం వంటి యింటిలో రాజీవ్ మకాం చేశాడు. ఒకరోజున పూలు అమ్ముకొని జీవించే అందాలరాశి చంపాకలి (శర్మిలాటాగోర్) తో భేటీ జరిగింది. తన పరివయం కొరకు ఎందరో యువతులు ఎన్నివిధాల ప్రయత్నించినా కాదని. ప్రాంతీయ దుస్తులలో, ప్రాంతీయ ఆభరణాలలో అపర వనదేవతలా వున్న చంపాకలి పలుకు, నడవడిని రాజీవ్ మెచ్చుకొని అమెనే ప్రేమించాడు.

ఆఖరులో రాజీవ్. రాణీమా కుమారుడు కాదనీ, రాధిమా కుమార్తె అయిన చంపాకలిని ఎత్తుకొని కాశ్మీర్‌కు పారిపోయినదీనూ (నజీర్‌హుసేన్) కుమారుడని తెలుస్తుంది. చంపాను పెండ్లి చేసుకోవాలనుకుంటున్న స్థానిక రౌడీమోహన్ (ప్రాణ్) తో పోట్లాట అనంతరం అందరు కలుస్తారు. చంపాకలి, రాజీవ్‌ల వివాహం జరుగుతుంది.

తొలిసారిగా హిందీ చిత్రంలో నటించిన శర్మిళ తన చూపుల్లో, నవ్వుల్లో సుధలొలికించింది. ఆమె సంభాషణలు చాల తక్కువ. అయినా వినయ, ముగ్ధత్వాలు రూపుగొన్న కాశ్మీర్ కన్యను శర్మిళ తన అభినయంద్వారా ప్రతిబింబించింది. కొంటెపాత్రల షమ్మీ కపూర్‌తో ఏమీ నడుపలేక నటించింది.

కాశ్మీర్ సౌందర్యం, కాశ్మీర్ కన్యల వన్నెచన్నెల దుస్తుల ప్రాంతీయ నృత్యం చూడదలిస్తే "కాశ్మీర్-కి-కలి" చూడక తప్పదు.

ఆశాభోస్లే, రఫీలు పాడిన పాటలు శ్రీ నయ్యర్ పడుచల్లో కాశ్మీర్ సుందరానికి తగినట్లే హాయి గొలుపుతాయి.

జూన్‌లో రానున్న 'డాక్టర్ చక్రవర్తి'

సంస్కృతి, నాగరికత యీ రెండింటిలో దేనికి ప్రాధాన్యత నివ్వాలి. ఈనాటి యువతీ యువకులు ఏది ఎన్నుకోవాలి? అనాడు శ్రీరాముడు ప్రజాపవాదుకు భయపడి నిండు చూలాలయిన భార్య సీతను అడవులకు పంపాడు. అటువంటి సంఘటనలు యీ రోజుల్లోకూడా సాధ్యమా? ఈ ప్రశ్నలకు సమాధానమే కుమారి కోదూరి కౌమార్యాదేవి రచించిన 'చక్రభ్రమణం' నవల ఆధారంగా నిర్మించిన 'డాక్టర్ చక్రవర్తి' చిత్రం.

అన్నపూర్ణావారు నిర్మించిన ఈ చిత్రం 18 వ నటించారు.

శ్రీ అడుర్తి సుబ్బారావు దర్శకత్వం వహించిన యీ చిత్రానికి సంగీత దర్శకులు శ్రీ రాజేశ్వరరావు, ఆచార్య ఆత్రేయ సంభాషణలు వ్రాశారు. ఫొటో. సి. నరసయ్య.

గురుత్వాకర్షణ శక్తిసాయంతో అంతర్ గ్రహ యాత్రలు

భూమి ప్రాణులకు నిలయం. ప్రాణులు ఎలా ఉద్భవించాయో మన కింకా తెలియదు. ఈ ప్రధాన సమస్యపై జరుగుచున్న పరిశోధన ఇంకా శైశవావస్థలోనే వుంది. అయినప్పటికీ పృథ పదార్థంనుంచే ప్రాణం ఉద్భవిస్తోందనేది యథార్థం. దాన్ని కాదనలేము. అందుచేత ప్రాణం అనేది మన ఒక్క ఈ గ్రహం మీదనే వుందని ఇతర గ్రహాలమీద లేదని అనుకోవడం చాలా పొరపాటు. అది ఇంద్రజాలాన్ని నమ్మినట్టే అవుతుంది.

ఇతర గ్రహాలలోని నాగరికతతో మనకి సంబంధం ఏర్పడితే విజ్ఞాన శాస్త్రానికి, సంస్కృతికి కలిగే బ్రహ్మాండమైన ఉరవడిని గుర్తించి చేరే చెప్పనక్కరలేదు. దానికి ఉత్తమమైన మార్గం రోదసి నౌకలలో మనిషిని అక్కడకు పంపడమే.

అక్కడ మనల్ని ఒక ప్రశ్న ఎదుర్కొంటుంది. ఇతర గ్రహాలను చేరుకోవాలంటే ఆ రోదసీ నౌకకుండ వలసిన వేగం ఎంత?

వేగం అంటే ఏమిటి?

వేగం, లేకపోతే వేగం అనేది ప్రధానమైన భౌతికవిలువ. ఇప్పుడున్న రాకెట్టు పీ వస్తువుయొక్క చలన వేగమైన శూన్య ప్రదేశంలో కాంతి ప్రసరించే వేగంకంటె తక్కువగానే వుంటుంది. శూన్యంలో ప్రసరించేకాంతి వేగం సెకండుకు 3 లక్షల కిలోమీటర్లు. ఇది రోదసిలో ప్రసరించే ఎలెక్ట్రో మాగ్నెటిక్ తరంగపువేగంతో సమానం.

అన్ని నక్షత్రాలకంటే భూమికి దగ్గరగా వున్న ప్రోక్సిమా సెంటూరి నక్షత్రపుదూరం 40 కోట్ల లక్షం కిలోమీటర్లు. కాంతి అంత దూరం ప్రయాణం చేయడానికి 4½ సంవత్సరాలు పడుతుంది. ఇప్పుడు భూమిమీదవున్న ఆధునిక రాకెట్ దాహవాసు గంటకు 20 వేల కిలో మీటర్ల వేగంతో ప్రయాణం చేయగలదు. అది ప్రోక్సిమా సెంటూరిని చేరుకోవాలంటే 25 వేల సంవత్సరాలు పడుతుంది. మనభూమిమీద లాగనే నాగరికత వున్న నక్షత్రాలలో మనకు దగ్గరగా వున్నవి కొన్నివేల కాంతి సంవత్సరాల దూరంలోను, కొన్ని లక్షల కాంతి సంవత్సరాల దూరంలోనూ కూడా వున్నాయి. దీనినిబట్టి కాంతికి మన దృష్టిలో వున్న అద్భుతమైన వేగం కాస్మిక్ దూరాలతో పోల్చి చూస్తే చాల అల్పమైనదని తేలుతోంది.

దూరాన వున్న నక్షత్ర ప్రపంచంలోకి వెళ్ళాలన్నా, వార్తా ప్రసారం చేయాలన్నా, కాంతి వేగాన్ని మించిన వేగం గల సాధనం కావాలి. అటువంటిది ఏదైనా వుందా?

గురుత్వాకర్షణ అనేది విశ్వానికున్న ప్రధాన భౌతిక లక్షణం. గురుత్వాకర్షణ శక్తులే యీ విశ్వంలోనున్న అద్భుతమైన పొందికకు కారణం. ఇటీవలి వరకూ యీ గురుత్వాకర్షణ శక్తులే ఘనిషిని భూమికి బంధించి వుంచాయి. భూమిమీదున్న గురుత్వాకర్షణ శక్తినుంచి బైటపడాలంటే బ్రహ్మాండమైన ప్రయత్నం కావాలి. ఒక కిలో గ్రాము బరువుగల పదార్థం భూమ్యాకర్షణ శక్తినుంచి బైటపడడానికి 60 లక్షల కిలో గ్రాముల శక్తి కావాలి. ప్రకృతిలోవున్న గురుత్వాకర్షణకు మరో ఉదాహరణ సముద్రంలో వచ్చే పెద్ద పెద్దపాటూ పోట్లు.

గురుత్వాకర్షణ శక్తియొక్క భౌతిక అర్థం ఏమిటో తెలుసుకోవడానికి జరుగుతూన్

సాహితీస్రవంతి

పెద్దకథ

మారని మనసులు

(గతసంచిక తరువాయి)

రామాపురం ఒకనాడు పెద్ద రేవు పట్టణం. నింహళం, బర్మా, జావా, ఎమ్రాత్ మొదలైన దేశాలతో నౌకావ్యాపారం సాగించింది. రామాపురంనుండి వంటచెరకు, మిర్చి, వేడుగడ్డ మొదలైన వస్తువులు ఎగుమతి అయ్యేవి. నింహళంనుంచి తాడీలు, బర్మానుంచి బియ్యం, జపాన్ నుంచి వస్త్రాలు, తూర్పు ఇండియా దీవుల నుంచి సుగంధ ద్రవ్యాలు దిగుమతి చేసుకొనేది. ఆ రోజుల్లో రామాపురం ఒక మహానగరం. విదేశీ వ్యాపారానికి ఆనవాళ్లు.

కాలక్రమేణా దేశం నలుమూలలా రైలు మార్గాలు వెలిశాయి. క్రమంగా రామాపురం ప్రాముఖ్యత క్షీణించింది. చెన్నపట్నం రేవుకు విశిష్టత హెచ్చింది. రామాపురం రేవు గుండా ఎగుమతి చేయడమంటే వ్యాపారస్థులకు అధిక వ్యయ ప్రయాసలతో గూడిన పని. చెన్నపురి రేవుకు అన్ని సౌకర్యాలు ఏర్పడ్డంతో వర్తకులు అటువైపు మళ్ళారు.

వ్యాపారం సన్నగిల్లటంతో రామాపురం వైభవం వెనక్కు పోయింది. వడ్డకుల గోదాములన్నీ శిథిలాలైనాయి. వృత్తి పడిపోయి తుక్తికోసం ఇట్టవంటి పరదేశాలకు వెళ్ళిపోయారు. చాలమంది ప్రజలు. ఇప్పుడు తనదరుతున్న ఆ శిథిలగృహాలు, మొండి గోడలు అలవాటు కొన్నట్యానికి ఈనాటి జీవితాల్ని స్థితికి చిహ్నాలు!

"ఇప్పుడు స్వాతంత్ర్యం వచ్చింది గదా. రేవు పునరభివృద్ధికోసం ప్రయత్నించకపోయారా? అన్నాడు మాధవరావు కరణం గారు చెప్తున్న కథంతా విని.

"చేస్తున్నాం... కానీ ఒక్కమాట. అదృష్టకుంతర్నీ చెరిచేవాడు. దురదృష్ట వంతుణ్ని బాగుచేసేవాడు లేడంటారు. అది అక్షరాల నిజం... ఇంతకీ బాగుపడే రోజు రావాలి." అన్నారు.

"నిజమే అనుకోండి ఆలాగని మానవ ప్రయత్నం చేయకుండా ఉరుకుంటుందా?" అన్నాడు మాధవరావు.

మాధవరావు వచ్చిన తొలి రోజుల్లో మానవులలో సంబంధం లేకుండా సముద్రానికి ఎదురుగా కూర్చొని రోజులు గడిపేశారు. చూస్తున్నకొద్దీ ఏవో భావాలు కకిలి తరగలవలె అతని హృదయిలో చెలరేగుతుండేవి. ఎంత చదివినా అంతు చిక్కని గ్రంథంలా ఉండేవి సాగరం. ఎప్పుడన్నా ఏదీ తోచనప్పుడు అలా కరణం గారింటికి వెళ్ళి కబుర్లు చెప్పివచ్చేవాడు. తద్వారా గ్రామీణులతో గూడా పరిచయమైంది.

"అది సరేగాని మీకు వైద్యం గూడా తెలుసటగా?" మాటలు ఘార్చాడు కరణం గారు.

ఒకరోజున ఒక తమాషా జరిగింది. ఆ సాయంత్రం మాధవరావు సముద్రం దగ్గర మంచి వచ్చేసరికి ఆవార్లు వాకిటిముందు చాలమంది జనం గుమిగూడి ఉన్నారు. ఒక స్త్రీ గొంతుక కోకలు పెడ్తోంది. మాధవరావు తొంగి చూచాడు. పదిహేనేళ్ళ బాలుడు చలనం లేక పడున్నాడు. విరోచనం కాలువలు కడుకొంది. ఆవార్లు మందులనంచిలోని మందులన్నీ వాడి చూచాడు. కానీ ప్రయోజనం కనపడలేదు. పిల్లవాడి మీద ఆశలు పెట్టుకున్నారు అందరు. ఆవార్లు గాభరాగా గోచీ సర్దుకుంటూ ఇంట్లోకి, బయటకు కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నాడు.

అకస్మాత్తుగా ప్రక్కకు పిల్చి "నేడు ప్రయత్నించాలా" అడిగాడు మాధవరావు.

"ఏ మొహం పీకేం తెలుసు అన్నట్లు చూచాడు ఆవార్లు.

మాట మాట్లాడకుండా మాధవరావు హోమియో మందు తెచ్చివేశాడు. బదులిమ్మ షాలకొక మోతాదు. నాలుగు తడవలు వాడాడు అరగంటలో ఫలితం కనబడింది. విరోచనాల ఉధృతం తగ్గింది. పదో అరగంటకు అంతా సద్దుకుంది. బాలుడు తేరుకు కళ్ళు తెరిచి చూచాడు. ఆ ప్రక్కనే ఆయన ఆంతరంగికులు అరుగుమీద కూర్చొని ఉంటారు. ఎదురుగా నేలమీద ప్రజానీకం విద్వాంసాటి మాట్లాడుకుంటూ కూర్చుని కూర్చుంటారు. ఆ తర్వాత ఒక్కొక్కరే లేచి ఇంటికి చేర్తారు.

భార్య అందిస్తుంటే చేతిపళ్ళు తోముకొని, చేసంబూరతో తమిద సంకటితిని సగం వాటు స్తాడు. పళ్ళి తెల్లవారగానే మామూలు కార్యక్రమమే!

మాధవరావు ఆరోగ్యం పూర్తిగా స్థిమిత పడింది. బలం గానా వచ్చింది.

అతనికి కలపుహాలా పూర్తి కావచ్చింది. త్వరలోనే పనిలో చేరాలి. రెండు రోజుల్లో ప్రయాణం పెట్టుకొని ఆ విషయమే కరణం గారితో చెప్పటానికి వెళ్ళాడు.

"మాధవరావుగారా? మీకు వెయ్యేళ్ళ ఆయుస్సు. ఆరవోయిన తీర్థం ఎదురయినట్లు వచ్చారు" అన్నాడు కరణంగారు.

"పనేమిటోచెప్పారుగాదు" అన్నారు మాధవరావు. ఎనాచిన పనిని అటుంచి.

"అమ్మాయికి రాత్రిటంటీ కొంచెం సలతగా ఉంది."

"అతే: మరి నాకు వెంటనే కబురు చేయక పోయారా? ఏమి? ఎక్కడున్నది పాపం?"

ఇదుగో హాల్లోకి వెళ్ళాడు. పాప కనిపించలేదు. ఆవార్లు ఉండలేదు. పనుకొనిఉంటుంది మాధవరావు పాపను పరీక్షచేసి "భయంలేదులెండి. వాతంతో కొంచెం అజీర్తి చేసింది. అంతే మనిషిని పంపితే మందు పంపిస్తాను. పొయ్యిత్రానికి తగ్గిపోతుంది" అన్నాడు.

"ఆహారం.....

"ఈ పూటకు ఏమీపెట్టకండి. అడిగినప్పుడు ఇన్ని గ్లూకోజ్ నీళ్ళు ఇవ్వండి."

ఇద్దరూ వసారాలోకి వచ్చారు.

"నేను ఎల్లుండి ప్రయాణం..." అన్నాడు కొంచం సంకోచిస్తూ మాధవరావు.

"ఏమిటీ ఎల్లుండా? ఎందుకింత హడావుడిగా బయలు దేరుతున్నారు? మాట మాత్రం ముందుగా అన్నారు గాదె." అన్నాడు గుక్క తిప్పుకోకుండా కరణంగారు.

"శలవు అయిపోయింది. రెండురోజులు ముందు రావోయి కొంపాగోడూ చూచుకోవాలి గదా!

"అయితే మాత్రం ఇంత హడావుడిగానా?"

"ఐజవాడలో ఒక అర్జంటుపని తలిగింది ఒకరోజు అక్కడ ఉండాలి."

"ఇం కొంతకాలం ఇక్కడే ఉంటారను కున్నాను".

"ఇక్కడుంటే పొట్టగడిచేది ఎలా? ఏవో వచ్చినందుకు మీ ఆదరాభిమానాల వల్ల ఈ రెండు నెలలూ కులాసాగానే గడిచాయి."

"మా యింట్లో ఒకపూటైనా ఉంతకుండా పెళ్ళకున్నారు. అమ్మాయికి చూస్తే అలాఉంది. రెండురోజులు రాకి పోగూడదా మాధవరావు గారు."

"మీ అభిమానం చూరగొన్నాను. అదే పదివేలు. ఈ గ్రామంలో ఉంటున్నానంటే మీఇంట్లో ఉన్నట్టుగాదా! అమ్మాయి కంటారా పాయంత్రానికల్లా వస్తుంగారూ." శలవు తీసుకున్నాడు మాధవరావు.

మాధవరావు వెళ్తున్నాడంటే ఒక్క ఆవార్లు తప్ప ఊరంతా విచారించింది. ఒక ఆత్మీయుడు తమకు దూరమౌతున్నట్లు బాధపడింది గ్రామం. విశ్వానికి మాధవరావుకు కూడా ఆవూరుని వదలి వెళ్ళాలంటే ఏమిటోగా ఉంది. ఎందుకో అనుబంధం!

తెల్లవారితే అతని ప్రయాణం. ఆ రాత్రి భోజనం చేసుకొని, పొమానంగా పడ్డకొని ఏదో ఆలోచిస్తూ పడుకున్నాడు. ఇంతలో కరణంగారి దగ్గరనుంచి కబురువచ్చింది. పాపకు ప్రాణంమీదకు వచ్చిందట.

రోగిని చూచేసరికి మాధవరావుకు గాభరా వేసింది. పిల్ల పక్కమీద నిలవలేదు. పిచ్చి పిచ్చిమాటలు, కేకలు, జ్వరంపెరిపోతోంది. ఏమి చేయటానికి తోచలేదు. ఈ హటాత్పరిణామానికి కారణం అర్థంగాలేదు. ఏదో మందిచ్చి మల్లేశ్వరం అనుపత్రికి తీసుకెళ్ళటం మంచిదని మెల్లగా సలహా ఇస్తాడు. కానీ ఈ అర్ధరాత్రి రోగిని ఎలా కదిలించటం?

గ్రామంతా ఊపిరి బిగపట్టి, కరణంగారి పందలో చేరి క్షణాలను లెక్కపెట్టికొంది.

పాప తల్లి గుండెలు బాదుకుంటూ రోదిస్తోంది. కరణంగారు కాలుగాలిన పిల్లిలా అటూ ఇటూ తిరుగుతున్నాడు.

రాత్రి రెండుగంటలయింది. "ఉంపలేదను కొంచెం తగ్గింది. అమ్మాయికి పిచ్చిమాటలు తగ్గాయి. కళ్ళు మూసుకొని పడుకొంది. పర్వాలేదన్నట్లు చూచాడు అంతా.

మరొక గంట గడిచింది. పాప నోటంట బొంగు కారటం మొదలుపెట్టింది. ఎంత పిల్చినా ఉలుకుపలుకులేదు. తోటకూరకాడలా పడిఉంది.

మాధవరావుకు చాల భయమేసింది. తాను సంతోషంగా వెళ్ళబోయే ముందు తనకీపరిస్థితి ఏమిటి? మల్లేశ్వరానికి కబురుపోయి డాక్టరు వచ్చేసరికి ఇక్కడ పరిస్థితి ఎలా మారుతుందో చెప్పడం కష్టం.

ఆఖరి ప్రయత్నంగా మందు మార్చి ఒక మోతాదు ఇచ్చాడు. మరొక పదిహేను నిమిషాలకు మరొక మోతాదు. ఇలా నాలుగు మోతాదు లిచ్చేసరికి ఒకగంట తర్వాత పాప కళ్లు తెరిచి నీరసంగా చూచింది గ్రామమంతా రిలీఫుగా ఊపిరి దీసి వదిలింది. గ్లూకోజ్ తాగి అమ్మాయి నిద్ర పోయింది హాయిగా.

తెల్లవారింది. గండం తప్పింది. అందరి హృదయాలు తేలికబడ్డాయి. బ్రతుకుజీవుడా అని బయటపడ్డాడు మాధవరావు.

రాత్రంతా నిద్రలేదు. కళ్లు జ్యోతుల్లా ఉన్నాయి. వళ్ళంతా నలగ్గొట్టినట్లుంది. జ్వరం వచ్చేటట్లుంది: మరుగుదన్ని పడుకున్నాడు. ఆ పడక పడక వారం రోజులుదాకా లేవలేదు. తను పనిలో తిరిగి ప్రవేశించవలసిన రోజు గడచి అయిదురోజులైనాయి. చాల ఆలస్యం జరిగింది. ఉద్యోగం ఉన్నదో పోయిందో...

క్రిస్టమస్ ఉత్తరం తెచ్చివ్వాడు. ఆఫీసు నుంచి వచ్చినట్లుంది. ఆత్రంగాచించి తిరిగి పడుకున్నాడు.

కలపు పూర్తికాగానే పనిలో ప్రవేశించ మనుకు తనను తొలగించి తన స్థానంలో మరొకర్ని వేసుకున్నారట!

మాధవరావుమీద పిడుగే పడింది. కాళ్ళ క్రింద భూమి బ్రద్దలై లోపలికి క్రుంగిపోతున్నట్లనిపించింది. పరిసరాలన్నీ రంగుల రాట్నంలా తిరగడం మొదలుపెట్టాయి. కుప్పగా కూలి మంచంమీద పడ్డాడు మాధవరావు.

ఇరిగినదానికి విచారించి ప్రయోజనం లేదు మాధవరావుగారు. ధైర్యం వహించాలి... ఇది గాకపోతే దీని తాతలాంటిది వస్తుంది. దీనితోనే ఉందా బ్రతుకు!" కరణంగారు ఓదార్పుగా అన్నాడు.

"నా పరిస్థితి మీకు తెలియదండి. రెక్కాడితే గాని డొక్కాడదు. అయినా ఈ రోజుల్లో ఉద్యోగం దొరకటంఎంత కష్టమోమీకు తెలియనిదిగాదు. అడగ్గానే ఇవ్వటానికి నాతాతలు ఎవరూ అక్కడ లేరుగా!" అన్నాడు నిస్పృహతో.

"నిజమే. కానీ దిగులుబడి పిరికాలం కూర్చుంటే ఇరిగిపడేవన్నా ఉందా?

"ఆలోచిస్తే, ఇదీ ఒకరకంగా మంచికే అని పిస్తుంది."

"అంటే ..."

"మూడండి. ఇస్తీరో చేస్తేనేనా ఉద్యోగం బ్రతుకు తెరువుకు ఎక్కడైతే నేమిం?

"మీరు చెప్పేది నాకు అర్థంగావడంలేదు."

"చూడండి. ఇక్కడ మీ ఆరోగ్యం బాగు పడింది. గాలి పడింది. గ్రామస్థులతో పరిచయం గలిగింది. ఆ పొరు ఇస్తీరో మీ ఆరోగ్యం మళ్ళీ ఎలా ఉంటుందో చెప్పలేం: అందుకని మీకీ గ్రామంలో ఉండటం మంచిది గదా?" అర్థోక్తిలో అన్నాడు కరణంగారు చెట్టెవంకచూస్తూ.

మాధవరావు విచారంగా నవ్వాడు.

"నవ్వకండి వంతుణ్ణగారూ! నా మాట గూడా వినండి. కరణంగారు చెప్పిందే బాగుంది. మీ రేమైనా దాకా కాని వాళ్ళా? వైద్యం చేతిలో ఉంది. అన్నవచి బాగుంది ఆమైన గ్రామస్థులున్నారు, కరణంగారున్నారు.

మీ ఒక్కపొట్ట గతకకపోతుందా? మాకూ పైద్యుడిలేని కొరత తీరుతుంది...దైవ నిర్ణయం అలా ఉన్నదనుకోండి వంతులూగారు." అన్నాడు వెట్టి బ్రతిమిలాడుతున్నట్లుగా.

"ఆలోచించుకోండి. బాగా ఆలోచించే తీర్మానించుకోండి. కానీ ఒక్కటిమాత్రం నిజం. ఈ పరిస్థితుల్లో ఇంతకంటే మార్గం మరొకటి లేదేమో!..... ఆఁ. మర్నాడు. ఈ రోజు రాత్రిమాయింటిలోనిందు. మీకుతప్పకరావాలి."

"ఎందుకండి మీకా శ్రమ? అనవసరంగా ఇప్పుడెందుకు?"

"అలా అనకండి. మీరు తప్పక రావాలి సుమా. మర్చిపోయేరు. నే వస్తాను." అంటూ వెట్టితోసహా నిష్క్రమించాడు కరణంగారు.

మాధవరావుకు అంతా అగమ్యగోచరంగా ఉంది. అంధకారంలోకి తరుగుతున్నట్లనిపించింది.

కొందరి బ్రతుకులే అంతః అతుకుల గతుకుల బాటలు సందులు, గొందులు, మలుపులు. మాధవరావు బ్రతుకుబాటలో మరొక మలుపు దగ్గర ఆగారు. వెనుక బ్రహ్మాండమైన ఎడారి, ముందు అంతులేని అడవి. దొంగ మాటల నాశించి యాత్రచేరటమా? 'ఏదోనిన' అనుకొని ముళ్ళపొదల అడవి చేరటమా

"ఏం చేస్తున్నా వంతులూ?"

మాధవరావు ఆలోచనలు కట్టిపెట్టి తల పైకెత్తి చూచాడు. ఎదురుగా పెద్దిరెడ్డి.

పెద్దిరెడ్డి పెద్దమనిషి. గ్రామపెద్దల్లో ఒకడు. మనిషి చెప్పుమీద పడితే పడినా ఉక్కు ముక్కలా ఉంటాడు. విశాలమైన ఛాతి. పెండి తీగల్లాంటి బొద్దు మీసాలు. తలకు పాగా. మోకాళ్ళవరకు పంచె, ఎందుకో మాధవరావంటే అయిష్టత చెప్పలేని అభిమానం. ఏత్యాత్సల్యం. ఉట్టిపడుతుంటుంది. అయన కళ్ళల్లో, మాధవరావు హృదయం చూరగొన్న వ్యక్తి. అందుకే అయన ఏకవచనంలో సంబోధించినా కష్టమని పించదు మాధవరావుకు.

"అప్పుడే కరణంగారు వచ్చి పిండుకు అహ్వానించి వెళ్లారు" అన్నాడు మాధవరావు మందహాసంగా.

"ఇంతేరా! పీ రొట్టె నేతిలో పడిందిలే ... కానీ నెయ్యిగూడా అని దోసిళ్ళు పట్టేవు? అనక కడుపునొప్పితో బాధపడకపోవు" అన్నాడు ఆ నేలమీద పడికిలబడుతూ.

మాధవరావు నవ్వుతెచ్చుకున్నాడు.

ఇంతకీ ఈడనే ఉండిపోతావంటగా."

"ఎవడు చెప్పాడు?"

"నీవు దానికా దాగుద్దేం?...అయినా, రోజావత్తుండాగదా పీ కాడికి ఆ సల్లని కబురు నా నెవ్వల్లో గూడా మోశే నేనూ సంతోషించే వాడ్నిగా! నేనేం పాపంచేశాను?" నవ్వుతూనే అన్నాడు.

"నీకంటే అప్పులు నాకెవరున్నారు ఇక్కడ? నీతో ఆలోచించకుండా చేస్తారా? ఇప్పుడేగదా కరణంగారు వచ్చిపోయింది. అప్పుడే నన్ను దెప్పిపొడుస్తా రెందుకు?

"వదుడుకన్నాలే బాబు. ఇంతలోనే ఇద్దరి శేఖిట్టా? నాకుమాత్రం నీపుండటం ఇష్టంకాదా? కర్ణంగారిచేతాద ఈ సంగతే నెప్పుబుంటుంటే ఇని ఆడిగినా. అంశే."

"కరణంగారు, పెట్టె వచ్చి ఇక్కడే ఉండి పొమ్మని చెప్పారు. నాకు ఆలోచించుకోవానికి అవకాశమిచ్చి వెళ్ళారు."

"మరేమని ఆలోచించినా, బాబూ?"

"నీ సలహా పాటిద్దామనుకుంటున్నాను."

"అట్టా పెద్దిరెడ్డిమీద పెద్ద బరువే పెట్టినారే! కానీ నా కెందుకు మజ్జ! ఉండమన్నది ఆయన. ఉండేది నీవు"

"అలాకాదు. నిజంగా నీ మన్నుఆడుగుపన్నాను. పరిహాసంకాదు."

పెద్దిరెడ్డి ఏదో చెప్పబోయారు. మాట గొంతులోనే గుంపుకొంది. కంఠం సవరించుకొని స్వరం తగ్గించి "సూడుబాబు! నిజం చెబుతున్నా. నీ వొకటి నా కొడుకొకటినాడు. ఈడనే ఉంటానంటే మదికెంతో ఉత్సాహంగా ఉంది. దిక్కులేనోళ్ళకు దేవుడిలా వచ్చి ఇంత పంచామాకు ఇస్తా వున్నాం కట్టుకుంటున్నావు. ఇంతకంటే మా కేంగావాలి! కానీనీవు ఇస్తీరాదికైనా అనుభవం తక్కువ బాబు... కోవ్వడకు...నల్లనివన్నీ నీరు తెల్లనివన్నీ పాలవి అనుకుంటావు. మరుగులంతా ఒకటి గాదు బాబు. కొందర్లో సోర్గం ఎంత వస్తాన చేసిస్తుంది. అంటే ఆ..దసట్లు నెట్టుకుతిగేసే పనబోళ్ళోళ్ళకు బ్రతుకులు." అన్నాడు,

మాధవరావుకు తలకాక తెలియలేదు. అయోమయంగా చూచాడు పెద్దిరెడ్డివంక.

"నీ కిష్టపడు అర్థంగాదులే. బాబు కెమేనా అంతా తెలుకుద్దిలే. నీ వస్తానా కొంచెం ఎనకా ముందు ఆలోచించి నెమ్మ... వస్తా మళ్లీ. యాడన్నా అనేవుసేసున్న మాటలు. వున్నానికి."

పెద్దిరెడ్డి వెళ్తుంటే గుడ్లు అప్పగించి చూస్తూ కూర్చున్నారు మాధవరావు.

(సశేషం)

బహిః ప్రపంచంతో సంబంధాలు బంద్

న్యూఢిల్లీ, మే 28

నేడు పండిత నెహ్రూ భౌతిక కాయం దహనం చేయబడుతున్న సమయంలో సాయంకాలం సరిగ్గా 5 గంటలవేళ 2 నిముషాల దేపు పమద్రాంతర ప్రసారాలలో వార్తా సంబంధాలు ఆపివేయబడినాయి. ఆ రెండు నిముషాలూ బహిః ప్రపంచంతో భారతదేశానికి సంబంధాలు పూర్తిగా నిలిచిపోయాయి.

దైవతపరీతి

నిస్సులు పడగాడ్పు వీచె
నేల నాల్గువెలుగ్గల్లో...
చిక్కు విడదు మనోభావు
చింతల జడివాసల్లో...
ఎదగని మీ మనసులతో
ఎందుకు మము కొలుస్తారు
బండబారు గుండెలతో
నిండుదనం పోల్చలేరు
గతము కలల బ్రతుకుటూబి
కుతుకుతుబంటి కూరుకున్న
నిస్స మీకు సర్వస్వం
నే దన్నాది విషతుల్యం
భువితవ్యపు ఆశావహ
బాంధవ్యం నెరపలేరు
అడుగడుగున అనుమానం
ఆవహించి క్రుళ్లుతారు
పూతుకాల గోతులపై
లేతనీతి పూతబూసి
చిలుసవ్వల కరదీపిక
పరిపరి యిడు చూపుతారు
దరహాసపు ముసుగులతో
పరిహాసపు కత్తిమాసి
పరపరమును కోసిక్రోసి
తెరపఱుగున దింపుతారు
జ్వాలావృత మాలవోలె
కాలిన మా జీవితాల
పదపుల సోపానమ్ముకు
పదిలమ్ముగ వాడుతారు
విధ్వంసక రుదిరోద్గత
విపులాకృతి భవసమ్ముసు
జనతంత్రపు బలివృద్ధికి
పనగుర్తుగ చూపుతారు
సమధర్మం. నచ్చీలం
సంతతోన విక్రయించి
దురభిమాన పరభోక్తల
కిరపులు కల్పించుతారు
ఫణిపక్షాగ్రమణీ సంగ్రహ
వాంఛా పరిదగ్ధులారా!
సాగదులే మీ కైతవ
పల్లాపము కలకాలము.

- రావెళ్ళ వెంకట్రామారావు

గ్రంథసమీక్ష

శాలివాహన గాథా సప్తశతీసారము

అనువాదం:
శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
వెం: నాలుగురూపాయలు.
ఆంధ్ర సారస్వత పరిషత్తు,
తింకోఠీ, హైద్రాబాద్.

గాథాసముచ్చయదగినది గాథ. ఒకప్పుడీ గాథలన్నీ గానరూపంలో వ్యాప్తిలో ఉండినవి కావచ్చు. క్రమశః ప్రాచీనమైన కథ, లేక ఉదంతం అనుఅర్థం గాథకు సంక్రమించింది.

ఏదో ఒక చిన్న ఉదంతాన్ని ఒక్క చాటువులో, రమ్యంగా వర్ణించేసే గాథలు. ఇట్టి ఏడు నూర్ల గాథలను, కోటి గాథలమందీ హాలశాతవాహన చక్రవర్తి సంకలనం చేశాడని ప్రతీతి. హాలుని కాలం క్రీ. శ. 20. పైశాచీను పరిపాలించిన అతని రాజధాని. సాగరతీరాన కణ్వ రాజుల కాలమది. వాత్సాయన కామసూత్రములవంటి గ్రంథాలు మగధలో ఆవిర్భవించిన యుగమిది.

అదే కాలంలో హాలుడు, శృంగార ప్రధానమైన ఈ గాథలను సేకరించాడు.

ప్రేయసీ ప్రేయుల ప్రేమ ప్రాశస్త్యం, దూరదేశస్థులైన భర్తల కొరకు భార్యల పరితాపం, గ్రామీణ జీవిత వర్ణన, ప్రకృతి చిత్రణ ఈ గాథలలోని ముఖ్యాంశాలు.

పైని మాత్రమేకాక, స్త్రైరిణీ వృత్తి నవలంబించే స్త్రీ పురుషుల మనస్తత్వ చిత్రణ కూడా ఒక ముఖ్యాంశం.

700 కు పైబడిన గాథలలో దాదాపు మూడు వంతులకు పైగా అశ్లీలకోవకే చెందినవి ఉన్నవి.

ఇందుకు అనేక కారణాలు ఉండవచ్చు. ప్రాకృతంలో రచింపబడిన ఈ గాథలను 6 వ శతాబ్దిలో బాణుడు, 19వ శతాబ్దిలో ధారానగరాన్ని పరిపాలించిన భోజరాజు, ఆలంకారికులు 16 వ శతాబ్దంలో కొంతమేరకు పరిపాలించిన వేమభూపాలుడు - ఇట్టివారు ఎప్పటి కప్పుడు ఉద్ధరిస్తూవచ్చారు. వారిఅభిరుచిశృంగారప్రధానం కనుక ఇట్టి గాథలే మిగిలి, ఇతర అంశాలకు చెందినవి నశించి పోయినవని ఎంచుట సమంజసం.

కవిజారత్నుడు దృష్ట్యా ఈ చాటువులు వాటి కవేపాటి, భారతీయ సాహిత్యం లోనే ఇట్టివి అపురూపమని చెప్పవచ్చు.

మచ్చుకు:

1. ఉరగపతినిడునాళమై, గిరుబుకేసరంబులై
దిఙ్మాతంగములు దళంబులైన పుడమి తామర
పూవునుగడగిక్రోలుమనుజకరందమును,
కాలమనెడు తేటి.

కాల పుడుపడగు తేనెటీగ, మానవ జీవిత మను మకరందాన్ని హరిస్తున్నతీరు.

2. రమ్యమైన రూపు. రమణుడులేనూ
పేదరికము. పెద్దవీధినిల్లు
పడువమైనపయసు, పొరుగింట రంభెత
జనపెడదు తూడ దానపడత.

3. దానిపై కిక్క వలపు. నీ పైన నాకు
నిన్ను నడిరొల్లి లొల్లపు నన్నునీవు
చిన్నవాడవు నీకేమిచెప్ప ప్రేమ
పలువికారము అనియెడు పలుకునిజము.

4. ఉరిలింత వయసువారు,
ప్రాయము, ముదురుని మగంతు,
నవ వసంతవేళ, పాతకట్లుగలుడు చేతిలో
దేడిపెగాదలడు.కాని దాపలయుగాము.

భర్త కన్నుగప్పి, పరపురుషునితోను, భార్య కన్నుగప్పి పరస్త్రీలోను ప్రేమ కలాపాలుసాగించు ఉదంతములను వర్ణించు గాథలే ఇందుహెచ్చు. హంసవింశతి, శుకన ప్తతి,మొదలైన పుస్తకాలు బహుశా ఈ గాథల ప్రాతపతికపై పీర్పడ్డవేమో?

హాలుడు, తన ఆస్థానంలో పెక్కుమంది కవులను చేర్చి ఒకే ఉదంతంపై పేర్యేపకవుల చేత చాటువులు చెప్పించినట్లు తోస్తుంది. 800 మందికి పైబడిన కవుల పేర్లిందు ప్రస్తావింపబడ్డాయి.

ఒకే ఉదంతానికి సంబంధించిన చాటువులు అనేక మున్నవి.

లేళ్ళజంటపై బాణం విసరటానికి ఇష్టపడని విటుకాడు, పొయ్యిలోని మంటను రాజేస్తున్న స్త్రీ, విరహంవల్ల కృశించిపోయిన స్త్రీల భావలు, రహస్యంగా ప్రియులకు సంకేతములను పంపుట మొదలయిన పది పన్నెండు అంశాలలోకి ఈ 734 గాథలను విభజించవచ్చు.

జనంలో వ్యాప్తిలో ఉన్నగాథలను హాలుడు సేకరించాడనుటకంటే తన ఆస్థాన కవులచే పై అంశాలపై గాథలను రచింపచేశాడనుటే సరియైనది.

ఈ గాథలు నాటి సమాజ జీవనానికి ప్రతిబింబమా?

అవును. కాని కొంతవరకు మాత్రమే. అంతకంటె ఎక్కువగా సంకలన కర్తల అభిరుచులకు ప్రతిబింబం.

ఈ గాథలను చరిత్రగా ఎంచి, ఆనాటి గ్రామీణ జీవితంలో వివాహ వ్యవస్థే స్థిరపడ చేదను కోవటం సరికాదు.

ఈ గాథలలో వర్ణితమైన స్త్రైరిణీవృత్తి ఏ నాడూ ఎంతో లేకపోలేదు. కాని అది ఒక పార్శ్వం మాత్రమే, సర్వమూకాదు.

ఈ గాథల ప్రత్యేక ఆకర్షణ భాషలో, భావంలోగలసంయమం. అల్పాక్షరములఅనల్పార్థములను భావించుట. ఇట్టికవితాశక్తి వర్ధిల్లిన హాలుని ఆస్థానం శాతవాహన యుగసంస్కృతికి చిహ్నం.

శ్రీ అనంత కృష్ణశర్మగారు ప్రముఖ పండితులు, కవులు, విమర్శకులు, వీరి రచన, అనువాదం అనిపించక మూలమువలెనే ఉన్నదనుట ఈ గ్రంథానికి ఉత్తమ ప్రశంస.

—— బలరామమూర్తి

పల్లెటోనే యంత్రం

తోటల యజమానులకి అల్లరి పిల్లలకి ఒక శుభవార్త. జర్మనీలోని టెక్నిషెన్ హోచ్ స్కూల్ విద్యాలయంలో వ్యవసాయ యాంత్రిక శాఖవారు పక్షి త్వరగా దులపడానికి వీలయిన ఒక యంత్రం తయారుచేశారు. ఈయంత్రంలో ప్లాస్టిక్‌తో చేసిన ఒక సెడ్డపల, కొమ్మని బలంగా కదిపివేయుటకు ఒక యంత్రం కలిపి పెట్టారు. వీటిని ఒక ట్రాక్టరుకి అమర్చారు. వీటిని ఏ కొమ్మనుంచి పక్షి కోయాలో ఆ కొమ్మక్రింద ప్లాస్టికువల అమర్చి నుర పని చేస్తే రాలేవరకూ అది కొమ్మని ఊపుతుంది. దీనివల్ల కొన్ని నిమిషాలలో పళ్ల దులపవచ్చు.

(ఇన్‌ఫో)

విశాలాంధ్ర

[illegible] ఆలోచించి ప్రణాళికలు రచించింది. అంటేగాక నిజంగా ప్రజాస్వామ్యమైనదైతే ఈ సూచనలు ఇవ్వగలిగే త్రాసు ఉన్నింది. ప్రజలు ఆ రోజులలో అందిన సమాచారంపైన ప్రజలలో విస్తృతంగా విచారణమీద విమర్శకంగా ఆలోచించేవారు. గనుక స్వతంత్ర విధానాన్ని అనుసరించడం సైద్ధాంతికపరంగా దానికి లేకపోయాయి.

(ప్రమత చరిత్రకుండి)

నారసింహలేహ్యం

జలుబు దగ్గు. మేహము, నిద్రాటక నిస్సత్తువను హరించి దీర్ఘవర్చిని, బలమును కలిగించునదియు. డివ్వీ రు.8-6-0

రోజాపువ్వు లేహ్యము

అస్థిమ, గర్భశోకం, ఎముకలకు హరించి తక్షణం ఏర్పడుచుండు. కీళ్లకు శక్తిని కలిగించు. 15 రు. డివ్వీ రు. 1-4-0, పోస్టేజి రు. 1-1-0. ఎ. కాళ్ళపాగు, క్యాలంపుడు ఉపలం. పి. సి. ఏ. అండ్ కో., ఆయుర్వేద సిద్ధాలం, చెరువు, నెల్లూరుజిల్లా.

ప్రభ
ప్లాస్టిక్ పెన్సు
తయారు చేయువారు:
ప్రసాద్ పెన్ వర్క్సు,
తెనాలి-1 (A. P.)

శ్రీ సుబ్బరాయ అండ్
నారాయణ కళాశాల
నరసరావుపేట - గుంటూరు జిల్లా
కళాశాల 1964 జూన్
22 వ తేదీన తెరవబడును

ఈ దిగువ కోర్సులకు విద్యార్థులు జూన్ 16 నుండి చేర్చుకొనబడును. క్రొత్త క్లాసులు జూన్ 22 నుండి ప్రారంభింపబడును.

ప్రీయూనివర్శిటీ, పార్టు III:
1. లెక్కలు, ఫిజికల్ సైన్సు:
2. ఫిజికల్ సైన్సు, బయోలాజికల్ సైన్సు:
3. ఇండియన్ హిస్టరీ, సివిక్సు:
4. ఇండియన్ హిస్టరీ, ఎకనామిక్సు:
5. అకౌంటెన్సీ, ఎకనామిక్సు:
6. లెక్కలు, ఎకనామిక్సు.

బి. ఏ. పార్టు : I
లెక్కలు (కోర్సు-1), లెక్కలు (కోర్సు-2) ఎకనామిక్సు, పొలిటెక్సు, హిస్టరీ & తెలుగు.

బి. యస్. సి. పార్టు II:
లెక్కలు (కోర్సు-1), లెక్కలు (కోర్సు-2) ఫిజిక్సు, కెమిస్ట్రీ, బాటనీ, & జూఆలజీ.

బి. కాం. (స్పెషల్ సబ్జక్టు): స్టాటిస్టిక్సు.

ఒక రూపాయి M.O. ద్వారా "ప్రిన్సిపలీ యస్. యస్. & యస్. కాలేజ్"కి పంపిన అప్లికేషన్ ఫారం, ప్రాస్పెక్టస్ పంపబడును. చిరునామా విషయం వ్రాయవలెను. ఏ క్లాసులో చేరగోరుచున్నదీ విషయం వ్రాయవలెను. అన్ని సదుపాయములు గల హాస్టలు వసతి కళాశాల ఆవరణలోనే కలదు.

— ప్రిన్సిపల్.

మైళ్ళతరబడి
ఉల్లాసంగా....

ఎత్తయిన, ఇసుక, కంకర, సాపీ, చదునైన ఏ రోడ్డైనా అట్లాస్‌ను అరిగెత్తించడం క్రమకాదు.

ఈనాటి అందమైన సైకిలు

ది అట్లాస్ సైకిలు ఇండస్ట్రీస్ లిమిటెడ్. సోనాపట్ - ఢిల్లీజిల్లా

క్యాంటీన్ స్టోర్సు డిపార్టుమెంటుద్వారా సైనికులకు సైకిళ్ళు సప్లయిచేస్తాం.

కోల్డ్ స్టోరేజ్ సజంట్సు
నోగి సేల్సు కాంట్రాక్టర్సు.
గా. జగన్నాథ శంకర్ నేరోడ్. బొంబాయి - న్యూఢిల్లీ

వి. ఆర్. ప్రొడక్షన్స్ "పీటలమీది పెళ్లి"లో జగ్గయ్య, జానకి

వరకట్నపు పిశాచి దౌష్ట్యం నిరూపించిన

పీటలమీది పెళ్లి

"మా అంత మీకు సమ్మతమైతే మీ అమ్మాయి కూడ మాకు సమ్మతమే" ఇలా ఏర్పాటవుతున్నాయి మన పెండ్లిండ్లు. ఇందువల్ల ఎన్నో కుటుంబాలు — వానకు తడిసిన దడులవలె - కుప్పగా కూలుతున్నాయి. స్త్రీలకు సకాల వివాహాలు కుదరటంలేదు. మిగతా వాటికన్నా ఎంత మొత్తం యిస్తాడ అనేదే ముఖ్యమైంది. కలిగినవారికి కట్నంవల్ల యిబ్బంది లేకపోవచ్చు: కాని, మధ్యతరగతులు, సాధారణ కుటుంబాల కట్నాల వల్ల సతమతమౌతున్నాయి, బుద్ధి తెలిసిన ఆడపిల్లలు కుటుంబ పరిస్థితులు గమనించి తమ మూలంగా తల్లి దండ్రులకు కలిగిన కష్టానికి కుములుతూ, తోచిన రీతిలో అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు.

ఇలాంటి విషయాలేవీ వి. ఆర్. ప్రొడక్షన్సువారి "పీటల మీదిపెళ్లి"కట్నం సమస్యను ముఖ్యమైన అంశంగా తీసుకొని దానిపైనే ప్రధానంగా కేంద్రీకరించిన ఈ చిత్రంలో "పీటల మీద పెళ్ళాని, అటువంటితరహాబాటిలో ముఖ్యమైనదానిగా పేర్కొనవలసియుంది.

ఇందులోని నాయక పాత్ర రఘును, రచయిత మార్గదర్శకమైన దానినిగా పలచినారు. వస్తుతః అతడుతండ్రి పట్ల విధేయుడు. అయినా తండ్రిపని క్రూరమైనదిగా తోచినప్పుడాన్ని ఖండించటానికి వెనుకాడలేదు. స్వయంగా సంపాదించి భార్యకు న్యాయంకల్గించాలని ప్రయత్నించిన పాత్ర అది. తండ్రివెళ్లి పొమ్మంటే ఎలాగా అనే భయంతో నిజంగానే వెనుకాడేవారిని, లేదా అలాంటివారిని సాకుగా చూపరలచే విద్యావంతులను దృష్టిలో పుచ్చుకొని ఈ పాత్ర సరచయిత, దర్శకులు పలచినట్లుంది.

గోపాలపురంలో గోవిందయ్య (గుమ్మడి). మోహన్ (హరనాథ్), గోపీ (రలం) ఈ ముగ్గురూ అన్నదమ్ములు. గోవిందయ్య సామాన్య రైతు అయినా మోహన్‌ను డాక్టర్ చదివించాడు, రెండవ తమ్ముణ్ణి వకీలుచేయాలని అతని తలంపు.

చెల్లెలు సీత (జానకి)కి సంబంధాలు కూడ చూస్తున్న గోవిందయ్యకు నిడమానూరులోని లక్ష్మీపతి (శ్రీ॥శే॥ సి.ఎస్.ఆర్.)గారి అబ్బాయి రమ (రమ) సంబంధం గురించితెలిసింది.

పెళ్ళిమాటలుకొచ్చిన లక్ష్మీపతి, తనకు కట్నం అక్కరలేకున్నా లాంఛనాల క్రింద అయిదువేల రూపాయలు యివ్వాలన్నాడు. భార్య (హేమలత) ప్రోత్సాహంపై-అటువంటి అప్పు మరొకరివిషయంలోనైనా ఎలాగూ తప్పనిది గనుక-గోవిందయ్య అంగీకరించాడు.

పెండ్లి జరుగుతూవుంది. ఇక తాళికట్టడమే తరువాయి. లాంఛనం డబ్బు అక్షరాలా యివ్వకుండా పెళ్లి జరుగిస్తేదన్నాడు లక్ష్మీపతి మోహన్ చేసిన వాగ్దానాన్ని నమ్ముకొన్న గోవిందయ్య ఆశ నమ్మయింది. "పీటలమీద పెళ్ళి" ఆగిపోయింది.

మనస్సు చలించిన సీత రైల్లో ప్రయాణిస్తూ ఒక దయాపరురాలి ఆశ్రయం పొందుతుంది, ఉద్యోగం సంపాదించి తన భార్యను తీసుకొద్దామనే ఉద్దేశంతో, తండ్రితో విభేదించి పట్నం వచ్చిన రమకూడా, ఒక మిత్రుని యింట్లో మకాం వేస్తాడు. ఆ మిత్రుడు సీతకు ఆశ్రయమిచ్చిన అమె కుమారుడే, ఆ విధంగా బాంధవ్యములు ఒకే చోట చేర్తాడు.

ఉద్యోగ ప్రయత్నంలో పట్నం వచ్చిన గోపికి, రమకూడ ఒకేచోట (ఆటోమొబైల్ వర్క్‌షాప్) పని దొరుకుతుంది, యజమాని కుమార్తె గీత (కృష్ణకుమారి) గోపిని ప్రేమిస్తుంది.

కాని కొంతకాలానికి రమ, లక్ష్మీపతి కుమారుడని తెలిసిన గీత తండ్రి ఆస్తిపరుడు గనుక రఘు కే గీతను యివ్వదలుస్తాడు. స్వగ్రామంనుండి వచ్చిన లేఖప్రకారం సీత పి. నారాయణరెడ్డి, నిడుదల: పూర్ణా.

నిర్మాణం: వి. ఆర్. ప్రొడక్షన్సు
నిర్మాత, దర్శకుడు: పుంటపాల కృష్ణమూర్తి
మాటలు: బొల్లిముంత శివరామకృష్ణ
పాటలు: మల్లాది, అడుద్ర, చెళ్ళపిల్ల అంజనేయశాస్త్రి
సంగీతం: అశ్వత్థామ
ఛాయ: ఎస్. ప్రకాశ్
నృత్యం: చోప్రా, రామ
కళ: సి. హెచ్. యి. ప్రసాదరావు
నేపథ్యగానం: పి. బి. శ్రీనివాస్, సుశీల, వసంత
విడుదల: ప్రీమియర్ పిలిమ్సు

నటీనటులు:
జగ్గయ్య, జానకి, గుమ్మడి, శ్రీ॥ శే॥ సి. ఎస్. ఆర్, హేమలత, రలం, కృష్ణకుమారి, రమణమూర్తి, సూర్యకళ, రమణారెడ్డి, దేవీ సుగుణ, కోటేశ్వరరావు, వంగర, బొడ్డపాటి మొదలగువారు.

సినిమా

ఎక్స్ట్రాగా ప్రవేశించి నిర్మాతగా మారిన మహబూబ్ ఖాన్

ప్రఖ్యాత ఫిల్మ్ నిర్మాత, దైరక్టరు బిరుదు శ్రీ మహబూబ్‌ఖాన్ మే 28 వ తేదీని మరణించాడు, అతని నిర్యాణం భారత సినిమా రంగానికి తీరనిలోటు.

శ్రీమహబూబ్‌ఖాన్ మొట్టమొదటి ఫిల్మ్ రంగంలోనికి ఎక్స్ట్రాగా ప్రవేశించాడు. అది 1927 వ సంవత్సరం అప్పుడతని వయస్సు 18 సంవత్సరాలు. ఫిల్మ్ నటుడు కావాలనే కోరికతో ఆయన బిస్కోరియానుండి బొంబాయికి చేరుకొన్నాడు. అతడికి సినీమాలంటే వుండే అధికవిద్యే నటుడు కావాలని కోరికకు దారితీసింది. ఎక్స్ట్రాగా అతడు నెలకు రు॥10లు జీతం పొందేవాడు.

శ్రీ మహబూబ్‌ఖాన్ మొదటిసారిగా నటించిన చిత్రం "అలీబాబా 40 దొంగలు" మూకీ చిత్రం. ఆ చిత్రంలో ప్రధాన పాత్రధారిణి అనాటి సినిమా ప్రేక్షకులచేత అనేక పొగడ్తలందిన సుశీలదేవి, ఆ చిత్రంలో 40 దొంగలలో ఒకదొంగగా నటించాడు మహబూబ్‌ఖాన్, ఇలాగే అందరితో కలసివుండని, నలుగు రైదుగురుతో కలసివుండే గుంపుతోనూ వుండేవాడు. కాని కేమేరా సమీపంలోనికి వచ్చే అవకాశం మాత్రం అతనికి కలగలేదు. ఐనా, తనకిచ్చిన పాత్రతో సంతృప్తి చెందుతూ వుండేవాడు.

ఆ రోజులలో పెద్ద నటుడి నుండి ఎక్స్ట్రా వరకు అందరూ స్టుడియోలో పనిచేస్తూ వుండేవారు. నటులకు పోటీలేదు, ఒకే నటుడు రెండు మూడు స్టుడియోలలో పని చేయవలసిన అవసరంలేదు, అందరికీ నెలకీతాలే షూటింగు

శ్రీ మహబూబ్‌ఖాన్

వున్నా లేక పోయినా, ఆ నాటి షూటింగులో తనకు పని వుండినా లేకపోయినా అతడు స్టుడియోకు తప్పక హాజరు కావలసిందే. ఆ రోజులలో షూటింగులో పాల్గొన వలసిన వారి పేర్లను బోర్డుమీద వ్రాసేవారు. ఆ నాటి పని ముగియగానే అందరూ యింట్లకు వెళ్ళిపోయే వారు.

ఒకనాటి షూటింగులో యేర్పడిన పొరపచ్చాలే అయిన ఉన్నతస్థితికి రావటానికి కారణమైంది. ఉదయపూచూటలో ఒక రాజపుత్ర కథకు అవుట్‌డోరు షూటింగు జరుగుతూవుంది. మహబూబ్‌ఖాన్ ఎక్స్ట్రాగా అందరితోబాటు గుర్రం యెక్కి కేకులవేస్తు దౌడుతీస్తూవచ్చి, అక్కడ కొంతసేపు నిలిచి శత్రువు కనిపించినట్లు భావించి గుర్రాలను వెనక్కు మళ్ళించాలి. ఆ సందర్భంలో మహబూబ్‌ఖాన్ యెక్కిన గుర్రం వెనక కాళ్ళను వైకెత్తి పేపీపెట్ట వాగింది. అతడి మూడు సంవత్సరాల ఫిల్మ్ జీవితకాలంలోను కేమేరా దగ్గరగా జరిగిన సంఘటన ఇదొకటుంటే. ఆనాడు రమేష్ చూసిన ఖాన్‌సాహెబ్ మరుదటి నెలనుండి అతడి జీతంలో మరో పదిరూపాయలు పెంచాడు.

అక్కడినే నుండి అతడు కొంచెం పెద్ద పాత్రలను ధరించటానికి అవకాశం యేర్పడింది. టాకీలు వచ్చిన తరువాత డైలాగ్సు పలికే పాత్రను "రా మా ంటిక్ ప్రిన్సు" చిత్రంలో మాస్టర్ విఠల్, జుబేదా, యీ కూటలతో ప్రధానంగా నటించాడు.

"ఈ చిత్రం నాగర్ మూవీటోన్‌లో నిర్మించబడింది. ఇండియరల్ ఫిల్మ్ కంపెనీకి సంబంధించినదే యీ స్టూడియోకూడ, కొందరి ముఖ్యమైన కిటలతోసహా నేనుగూడ యీ స్టూడియోకు అది ప్రారంభించిన తరువాత బదిలీ చేయబడ్డాను. నేను చిన్న చిన్న పాత్రలను ధరిస్తూ, క్రమేపీ ప్రధాన పాత్రలను ధరించే స్థాయికి చేరుకొన్నాను. మూడు సందర్భాలలో నాకు వచ్చిన అవకాశాలు చేజారిపోయాయి. బహుశా అల్లాకు నాయందు దయ లేకపోవచ్చు. నేను ఫిల్మ్‌స్టారును కావటానికి ఆయనకు యిష్టం లేదేమో" అంటూ మహబూబ్‌ఖాన్ అనాటి తన దురదృష్టాన్ని తెలియజేశాడు.

దాదాపూర్వమూకీ చిత్రాలను నిర్మిస్తున్నప్పుడు ఒక చిత్రానికి పాత్రలను నిర్ణయిస్తున్న సందర్భంలో అందరూ మహబూబ్‌ఖాన్‌కే ప్రధాన పాత్ర దక్కుతుందని వూహించాడు. కాని, ఆఖరి క్షణంలో అతనితోబాటు ఎక్స్ట్రాగా పనిచేస్తూ వుండిన ఇ. బిల్మోరియాకు, దక్కింది. అలాగే మొదటిటాకీ చిత్రమైన 'ఆలంఆరా'లో గూడ ఆ అవకాశం తప్పి, మాస్టరు విఠల్‌కు దక్కింది. అదే విధంగా "టార్ ఆఫ్ సిటీ" చిత్రంలోగూడ అతడి అదృష్టం వచ్చింది. ఈ చిత్రానికి మోతీలాల్ యెన్నిక చేయబడ్డాడు.

"నేను కథానాయకుని పాత్రకొరకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలం కావటంతో నాకెంతో అసంతృప్తి యేర్పడింది, చివరకు నా స్నేహితుల సహకారంతో దైరక్టరును కావటానికి నిశ్చయించుకున్నాను. నా మిత్రులు పరేరూన్ ఇరానీ అనాడు అసిస్టెంటు కెమెరామాన్‌గాను గంగాధర్ లేబరేటరీ అసిస్టెంటుగాను వుండేవాడు. మా కథను వ్రాశాడు. ఆ కథను సాగర్ మీటోన్ అధిపతి వకీలుకు వినిపించినప్పుడు అతడు జవాబేమీ చెప్పకుండా మౌనం వహించాడు. ఈ కథను దైరక్టచేసే అవకాశం నాకివ్వాలని, మొదటిసారి చూసిన తరువాత అది నచ్చకపోతే దానికైన ఖర్చును నా జీతం నుండి తరించుకొంటాను" అన్నాడు మహబూబ్ కాని దైరక్టరు గావటానికిచేసిన ప్రయత్నం గురించి తెలియజేస్తూ.

ఈ ఘటన జరిగిన నాలుగుమాసాల తర్వాత పటేల్ మహబూబ్‌ఖాన్‌ను తన ఆఫీసుగదికి పిలిచి, ఆ చిత్రాన్ని దైరెక్టు చేయమనిచెప్పాడు. అతడెంతో తన్మయుడై పోయాడు తన కోరిక ఫలించినందుకు. "ఆ ప్రభువు వరకు నా ప్రార్థనను విన్నాడు. ఇదినిజంగా అల్లా జడ్జిమెంట్. సాగర్ మూవిటోన్‌లో తయారయిన చిత్రాలలో కల్లా విజయవంతమైన చిత్రం ఇది అంటాడు మహబూబ్.

ఈ సంఘటన 1935 లో జరిగింది. అప్పటి నుండి 5 సంవత్సరాలవరకు—సాగర్ మూవీటోన్ మూసేసేవరకు — ఆయన మంచి విజయవంతమైన చిత్రాలనేనిర్మించాడు.వాటిల్లో మేటి చిత్రాలు — "మన్మోహన్" "జాగీర్‌దార్" "ఆయ్ త్రీ" "ది ఒన్లీ వే" "అలీబాబా", మొట్ట మొదటిసారిగా అతడు అలీబాబా చిత్రంలో40 దొంగలలో ఒకడుగా నటించాడు. ఇప్పుడు చిత్రానికి దైరక్టరుగా పనిచేశాడు. దానిసుమూహ క్రీపు షాట్‌ను తాను నటించిన ఇంపీరియల్ స్టూడియోలో. అదే స్థలంలో తీశాడు, ఇందుకు ఆర్డేషియర్ ఇరానీయెంతో సంతోషించి ఆ చిత్రాన్ని పూర్తిగా తన స్టూడియోలోనే నిర్మించమన్నాడు.

అటుతరువాత సాగర్‌నుండి నేషనల్ స్టూడియోకు మారాడు మహబూబ్. అక్కడ చిత్రాలను దైరెక్టు చేయటంతోబాటు, చిత్ర నిర్మాణానికి బాధ్యతగూడ వహించటం జరిగింది. అప్పుడాయన నెలకు రూ 3,000/-ల జీతం పొందుతూ వుండేవాడు. ఇక్కడే అతడు ఉత్తమ చిత్రమైన "డాక్టర్" ను తయారు చేశాడు. నిజమైన శ్రీ వివాహమైన తర్వాత తన అత్తవారింటికేచేరి, అజ్ఞాతంతన మరణంతోనే విడిచిపెట్టుటకు అనే వాస్తవాన్ని ఆధారం చేసుకొని యీ చిత్రాన్ని తయారు చేశాడు.

ఈ చిత్రాన్ని గురించి మహబూబ్ తన అభిప్రాయాన్ని యిలా తెలియజేశాడు. "ఈ కథలోని భావం నన్ను యెంతో ముగ్ధుణ్ణి చేయటం మూలాన్ని 15 సంవత్సరాల తర్వాత ఆ కథతోనే "మదర్ ఇండియా" చిత్రాన్ని నిర్మించాను.

నేషనల్ స్టూడియోలోనే "రోటీ" అనే అత్యుత్తమమైన చిత్రాన్ని నిర్మించి అందులో ప్రధాన పాత్రకు చంద్రమోహన్‌ను యెన్నిక చేశాడు. ఈ చిత్రం - గ్రామిక జనులను తమలాభాలకొరకు పీడించుకుతినే పెట్టుబడిదారీ వర్గానికి వ్యతిరేకంగా నిర్మించబడింది.

వెనువెంటనే మహబూబ్ తన పేరుతో "మహబూబ్ ప్రొడక్షన్స్" అనే నిర్మాణ సంస్థను ఏర్పాటు చేశాడు. ఈ సంస్థకుదిష్టాంశుడు త్తి కొడవలి. దీన్ని మీరు యెందుకు ఎన్నుకోవలసి వచ్చిందని అడిగిన వారికి మహబూబ్ చెప్పిన జవాబిది:

"ఇది చిత్రంలో క్రమంగా పనిచేసే కష్టజీవులద్వారా పొందిన ఉత్తేజానికి చిహ్నం. ఒకే ఆశయంతో - చిత్రనిర్మాణ పురోభివృద్ధికి - పనిచేసే వర్కర్సుకు, దైరెక్టర్సుకు, ప్రొడ్యూసర్లకు, నటులకు ప్రాతిని ధ్యం వహిస్తుంది. బాలమంది నేను కమ్యూనిస్టును కావటంవల్ల యీ చిహ్నాన్ని యెన్నుకొన్నానేమో ననుకొంటారు. అది ఒట్టి ఊహ మాత్రమే."

అటుతరువాత మహబూబ్ "నజమా" చిత్రానికి అశోక్‌కుమార్, వీణలు ప్రధాన పాత్రలుగా తయారుచేశాడు. తరువాత, "తకదీర్" చిత్రంలో నర్గీస్ నటించింది. ఆమెతోనుండే ప్రతిభను మహబూబ్ అనాడే గుర్తించాడు, "మదర్ ఇండియా"లో తల్లిగా అమెకుప్రపంచ ఖ్యాతి వచ్చింది.

"నేను సాహసించి ముందగుడువేసినఅన్ని పనులలోను ఆ భగవంతుడు నన్ను ప్రోత్సహించాడు. 'ఆన్' చిత్రాన్ని 16 మిల్లీ మీటర్ల కోడిక్రోంతో తయారు చేయవలసి వచ్చింది. దీనికి కారణం రంగుల చిత్రం నిర్మించటానికి తగిన వసతులు లేకపోవటమే అటుతరువాత దానిని 35 మిల్లీ మీటర్ల ఫిల్మ్‌మీదకు ఎలా యెక్కించాలో మాకేవిధమైన అభిప్రాయమూలేదు, మాకు భగవంతుడిలాగ లండన్‌లోని టెక్నికలర్ లేబరేటరీకు చెందిన జార్జిగన్ సహాయం లభించింది. అతడు మాకు పానుభూతిని తెలియజేశాడేగాని, యీ విధంగా ఫిల్మును పెద్ద ఫిల్మ్‌పైకి యెక్కించడానికి (బ్లోయింగ్) తన కంపెనీ అంగీకరిస్తుందో లేదో తాను హామీ యివ్వలేనన్నాడు. కనీసంఒకసారికై నవకాశం ఇవ్వవలసిందని అతడు తన కంపెనీని కోరినమీదట భగవంతుని దయవలన బ్రతికి జయజయధ్వాం" అంటూను మహబూబ్ 'ఆన్' రంగుల చిత్ర నిర్మాణం గురించి చెప్పుకూ.

ఈ చిత్రం విజయం అతడిని విదేశాలలో విడుదల చేయటానికి తగిన ప్రోత్సాహాన్ని కలిగించింది. రంగుల చిత్రాలను నిర్మించటకు అత్యధిక ఖర్చులను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు విదేశాలలోని వారు మన దేశం యెడగల అభిమానాన్ని, మన సంగీతం, మనడుస్తుల తయారును వారు అధిక శ్రద్ధతో గమనిస్తున్నప్పుడు యీ రంగుల చిత్రాలకు విదేశమార్కెట్టుగూడ లభ్యమైయ్యే పరిస్థితులు యేర్పడ్డాయి. "మదర్ ఇండియా" చిత్రానికి మంచిపేరు వచ్చింది. అందుకు కారణం భారత నారీమణి ఆదర్శం వారిని ఎంతో ఆకర్షించింది.

అతడి ఆఖరి చిత్రం "సన్ ఆఫ్ ఇండియా" అదికూడ భారతీయ ఆదర్శాలను ప్రకటించే చిత్రమే.

మహబూబ్ తన చిత్ర నిర్మాణంలో భగవంతునిపై భారం వేస్తాడు. దానితోబాటు అతడిలా అంటాడు: "నీ శత్రువులు నిన్నుగురించి అనేక విధాలుగా అనుకొంటేనేం "అల్లా" ఏది కటాక్షించితే అది జరగకతప్పదు."

—ఎ. వి. రమణయ్య

'దొంగను పట్టిన దొర'

'దొంగను పట్టిన దొర' అంటే అపరాధ పరిశోధన ప్రధానమైన చిత్రమేమోననుకోవచ్చు. కథ ముగింపులో ఒక హత్య జరగడం, మరొకరిపై నేరం మోపబడటం, చివరకు హంతకుడు పట్టుబడటం జరిగినా, ఇది మామూలు ప్రేమాయణమే. ముఖ్యంగా సరోజాదేవి శృంగారాత్మకమైన హావభావ ప్రదర్శనకు వీలుగా కథనడుస్తున్నదా అన్నంతగా ఆమె పాత్ర రూపొందింది.

కాటూరులో వీరాస్వామి (ఎం.ఆర్. రాధ) ఒక చిన్న రైతు. అతని కుమార్తె గౌరి (వి. సరోజాదేవి) దక్కనిచుక్క. దగ్గర్లోనే వున్న పట్నంలోని గోపి (ఎం. జి. రామచంద్రన్) అనే వకీలు. గౌరి ప్రేమించుకున్నారు. అయితే గోపి గౌరిని వివాహం చేసుకోడానికి



వి. సరోజాదేవి

అతని తల్లి (శ్రీ॥ శే॥ కన్నాంబ) గానీ, తండ్రి (ఎస్. వి. రంగారావు)గానీ ఒప్పుకోలేదు. తమ ఇంటోనే పెరిగిన ఆడపడుచు కూతురు జయను చేసుకోవాలని వారి అభిప్రాయం.

అవతల గౌరికి మేనరికం అవుతుంది. మాజీ సైనికుడు మోహన్ (నటియార్) గౌరిని చేసుకోవాలని యత్నిస్తున్నాడు.

తనవల్ల గోపి విముఖతకు తట్టుకోలేక జయ మేడమీది నుండి పడి మరణిస్తుంది.

గౌరి తండ్రి కూడా గోపిపట్ల మొగ్గు చూపడంతో మోహన్ అతనిని తంపివేశాడు. ఆ నేరం గోపి తల్లిపై పడింది.

ఉద్యోగవిడురీక్యా, తండ్రి, ఆస్తి తన తల్లిపై నేరనిరూపణకు పనిచేయగా, గోపి తల్లివతంగా పనిచేసి అసలు నేరస్థుణ్ణి పట్టియిస్తాడు.

డబ్బింగ్ చిత్రం అయినా, వీలయినంత వరకు డబ్బింగ్ తేడా అస్సలేకుండా చూచారు, పాటలు హెచ్చుభాగం సరస, శృంగార యుగాలు. "పైకిలీమీ దమననేల తక్కనిచుక్కా బెదరేల", "కన్నెవయారము కన్నారా", "బంగారం రంగునిచ్చేలే", "కాంచెవాడా గోపాలయ్యా, కోరివచ్చిన కన్నెనయా" పాటలను సుశీల, ఘంటసాల తక్కగా పాడారు.

సంగీతం: మహదేవన్, మాటలు,పాటలు, ఆనిశెట్టి; దర్శకుడు:తిరుముగం,విడుదల పూర్ణా

చిత్రం నిర్మించటానికి తగిన వసతులు లేకపోవటమే అటుతరువాత దానిని 35 మిల్లీ మీటర్ల ఫిల్మ్‌మీదకు ఎలా యెక్కించాలో మాకేవిధమైన అభిప్రాయమూలేదు, మాకు భగవంతుడిలాగ లండన్‌లోని టెక్నికలర్ లేబరేటరీకు చెందిన జార్జిగన్ సహాయం లభించింది. అతడు మాకు పానుభూతిని తెలియజేశాడేగాని, యీ విధంగా ఫిల్మును పెద్ద ఫిల్మ్‌పైకి యెక్కించడానికి (బ్లోయింగ్) తన కంపెనీ అంగీకరిస్తుందో లేదో తాను హామీ యివ్వలేనన్నాడు. కనీసంఒకసారికై నవకాశం ఇవ్వవలసిందని అతడు తన కంపెనీని కోరినమీదట భగవంతుని దయవలన బ్రతికి జయజయధ్వాం" అంటూను మహబూబ్ 'ఆన్' రంగుల చిత్ర నిర్మాణం గురించి చెప్పుకూ.

ఈ చిత్రం విజయం అతడిని విదేశాలలో విడుదల చేయటానికి తగిన ప్రోత్సాహాన్ని కలిగించింది. రంగుల చిత్రాలను నిర్మించటకు అత్యధిక ఖర్చులను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు విదేశాలలోని వారు మన దేశం యెడగల అభిమానాన్ని, మన సంగీతం, మనడుస్తుల తయారును వారు అధిక శ్రద్ధతో గమనిస్తున్నప్పుడు యీ రంగుల చిత్రాలకు విదేశమార్కెట్టుగూడ లభ్యమైయ్యే పరిస్థితులు యేర్పడ్డాయి. "మదర్ ఇండియా" చిత్రానికి మంచిపేరు వచ్చింది. అందుకు కారణం భారత నారీమణి ఆదర్శం వారిని ఎంతో ఆకర్షించింది.

అతడి ఆఖరి చిత్రం "సన్ ఆఫ్ ఇండియా" అదికూడ భారతీయ ఆదర్శాలను ప్రకటించే చిత్రమే.

మహబూబ్ తన చిత్ర నిర్మాణంలో భగవంతునిపై భారం వేస్తాడు. దానితోబాటు అతడిలా అంటాడు: "నీ శత్రువులు నిన్నుగురించి అనేక విధాలుగా అనుకొంటేనేం "అల్లా" ఏది కటాక్షించితే అది జరగకతప్పదు."

—ఎ. వి. రమణయ్య

జవహర్ పండితుని అంతిమ యాత్ర డాక్యుమెంటరీ

"జవహర్‌లాల్ నెహ్రూ అమర్‌రహే" అంటూ లోక వదనాలతో లక్షలాది మంది ప్రజలు చూస్తుండగా నెహ్రూ పండితుని భౌతిక కాయానికి మసమసుగు నంజయ్ విప్పంటించిన తదితరమైన దృశ్యాలను చిత్రించిన డాక్యుమెంటరీ దేశమంతటా విడుదల అయింది.

నెహ్రూ నివాసభవనం నుంచి త్రివిధ సాయుధ బలాలకు చెందిన నాయకులు ఆయన భౌతికకాయాన్ని శకటంపై వుండడం, ఢిల్లీ నగర వీధుల నుండి లక్షలాది ప్రజలు దుఃఖ గాత్రులై అనుసరిస్తుండగా మహాత్ముని సమాధి గల రాజ్ ఘాట్ వద్దకు వూరేగింపు రావటం మొదలగు దృశ్యాలు చిత్రించబడ్డాయి.

కట్టకడపట శ్రీ పురుషులు దిక్కులు ప్రతిధ్వనించేటట్లు "జవహర్‌లాల్ నెహ్రూ అమర్‌రహే" అంటూ తుదివందనం చేస్తుండగా అగ్ని దేవుడు చితిపై వెలుగొందాడు.

ప్రధాని, భారత ప్రజలకు ప్రియతమురు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అంతిమయాత్రను ఫిలింస్ డివిజన్‌వారు సంపూర్ణంగా చిత్రించారు.

ఇదివరలో కేవలం శ్రీ నెహ్రూ భౌతిక కాయాన్ని జయటకు తెచ్చేటంతవరకు మాత్రమేగల డాక్యుమెంటరీకి ఇది రెండవ భాగం. దీనిని దేశమంతటా ఫిలింస్ డివిజన్ వారు విడుదలచేశారు.

"నైసంఛిద్యన్తి, శస్త్రాణి, నైనందహతి పావకః" ఇత్యాది గీతలోని స్థితప్రజ్ఞ లక్షణ వర్ణనాత్మకమైన ఆత్మ అనంతత్వ వర్ణనాత్మకమైన శ్లోకాలను నేపథ్యంలో వ్యాఖ్యాతడవుతూ ప్రేక్షకులను వూరేగింపుతో వున్నట్లే భావన కల్గేలా వ్యాఖ్యానించాడు.

చిత్ర సమీక్ష:

చార్ దర్వేష్

భారీ సెట్టింగులు, ట్రిక్ ఫోటోగ్రఫీ, పేలాది ప్రజలు అవసరమయ్యే దృశ్యాలు, మొదలగునవి గల చిత్రాలను తీయడంలో హాలీవుడ్ వారియా సంస్థ ప్రముఖమైనది. వీరిదివరకు హాతింతాయ్, రామభక్త హనుమాన్, జింటో మొదలగునవి యిదే రీతిగా నిర్మించినట్టివారు. ఇప్పుడు మంత్ర తంత్ర ప్రధానాలువుంది, గొప్ప సెట్టింగులతో కూడిన 'చార్ దర్వేష్' చిత్రాన్ని రంగులలో నిర్మించారు. 'అరేబియన్ నైట్సు' యిలాంటి అద్భుతగాథల నిలయం కదా?

మాయాజాలం కల అన్ని చిత్రాలవలెనే ఇందులోకూడా మాయాదీపం, రాక్షసుని ఆవిర్భావం, ఆకాశంలో విహరించే జఖాన, గుర్రం, పాతాళలోకం, చల్లగానే నేలాడి పైనిలలను పుట్టించే మంత్ర భస్మములతోపాటు, కత్తిముద్దలు, గుర్రపు స్వారీ కూడా వున్నాయి.

తదితర శత్రువులతోపాటుగా, తన సోదరులు తనవల్ల కావించిన మోసాలకు గురియైన వీరుడైన రాజకుమారుని సాహసాలగాథ ఇది. అతనిపేరు కమర్ (ఏరోల్‌ఖాన్) తాను ప్రేమించిన యువతి మహశాదీ నర్గిస్ బానూ (నయీంఖాన్)ను నేనాధిపతి యూసఫ్‌ఖాన్ దారినుండి కాపాడుతాడు. పాతాళంలో బందిచుర్లైన నర్గిస్‌బానూ జెర్లెలు మహశాదీహమీదా బానూ(నాజ్)ను విడిపించి, కానికి గురియై, నర్గిస్‌బానూకు దూరమౌతాడు. కాని కాపమిచ్చిన నాగదేవత అనుగ్రహంతో నర్గిస్ బానూనే వివాహమాడుతాడు.

ఇందులో యింకా రత్నమాల, పి. ఎం. వ్యాస్ మొదలగువారుకూడ నటించారు.

సంగీతం: కె. ఎస్. కోహ్లా; దర్శకుడు: హోమీవాడియా; విడుదల: పూర్ణా.

తొలకరి

నిర్మలమగు వినువీధిని
నల్లని మేఘము కమ్మెను
వడగాలుపు లొక్కసారి
చల్లని గాలిగ మారెను;
ఫెళఫెళ రావమ్ములతో
ఉఱుముల సందడి హెచ్చెను
మెరుపుల గిలిగింతలతో
మేఘముహృది పులకించెను!
ఎర్రని ఒప్పులు చెణకే
సూర్యుని బింబము దాగెను
అలిసారిక నడకవోలె
తొలకరి జల్లులు సాగెను;
తప్తమైన ధరణీహృది
తొలకరితో చల్లబడెను
ఆమె నవ్వు - మొగ్గల నును
సిగ్గులలో జయలుపడెను;
వర్షపు జల్లులు రైతుకు
హర్షపు వాకలు తెచ్చెను
నవ్వైన ప్రకృతి ఒడిలో
తెల్ల గులాబీ పూచెను;

—సత్యం

జి. వి. ఎస్. వారి "దాగుడుమూతలు"లో రమణారెడ్డి, సరోజాదేవి, సూర్యకాంతం

అక్కి. శె. పిలిమ్సువారి "సంగమ్"లో సుందరగా రాజకపూర్, రాధగా వైజయంతిమాల, గోపాల్‌గా రాజేంద్రకుమార్

ఆగస్టులో రానున్న 'అగ్గిపిడుగు'

ఇటీవలే 'సవగ్రహపూజామహిమ'ను నిర్మించిన దర్శక నిర్మాత శ్రీ వి. విఠలాచార్య 'అగ్గిపిడుగు' అనే జానపద చిత్రాన్ని, రామారావు ద్విపాత్రాభినయంతో నిర్మిస్తున్నారు. దీన్ని ఆగస్టులో విడుదల చేయవచ్చునని తెలుస్తున్నది. కృష్ణకుమారి, నాగయ్య, రాజనాల, ముక్కామల, సత్యనారాయణ, రాజశ్రీ, జయంతి, బాలకృష్ణ మున్నగువారు కూడా ఇందులో నటిస్తున్నారు. ఛాయ: రవికాంత్, సంగీతం: రాజన్, నాగేంద్ర, మాటలు: జి. కృష్ణమూర్తి, పాటలు: జి. కృష్ణమూర్తి, దర్శకుడు: పూర్ణా.

పెద్దకథ

మారని మనసులు

(గతసంచికతరువాయి)

"తప్పుకుంటేనే దాల తమాషాగా ఉంది. ఎక్కడి నల్గొండ? ఎక్కడి రామాపురం? ఎన్నడైనా కల్లోనైనా అనుకున్నానా, ఈడికు ఇలా వస్తానని. ఉండిపోతానవి" మాధవరావు అన్నాడు ఎటో చూస్తూ.

"దాన్నే విధి అంటారు బాబూ. ఈడ నీళ్ళ ఋణం నీకు తీరలేదు. అంతే" అన్నాడు. పెద్దిరెడ్డి వేదాంత సరళిలో.

"తమాషా ఏమంటే, నాది నల్గొండ అని అనుకున్నప్పుడు ఈ వూళ్ళో రోజులు ఇట్టే గడిచిపోయాయి. అప్పుడే అయిపోతున్నాయ్ కలవులు అనిపించేది. కానీ ఈ ఊరే నావూరు అనుకున్నప్పుడు రోజులు మందకొడిగా సాగుతున్నట్లున్నాయి ఏమీ తోడట లేదు. నిజంగా అడవిలో ఉన్నట్లే ఉంది" నిట్టూర్చాడు మాధవరావు.

"నిజమే బాబు. వరి అన్నం దొరక్క దొరక్క దొరికిన నాడు మాకు ఎంత రుసిగా ఉంటుందను కున్నావ్? అదే ఒక వారం రోజులు తిన్నామా మొఖం మెత్తినట్లుంటుంది. ఏందో సప్పగా ఉండి ఎన్ని సంజుళ్ళువేసినా రుసీ ఎసీ ఉండదు." నవ్వాడు పెద్ది రెడ్డి.

"ఏలికి చెలగాటం ఎలుకకు ప్రాణసంకటం" లా ఉంది నీ వనే మాటలు. ఎందుకు నన్ను నవ్వులు పట్టిస్తావ్?"

"కాకపోతే ఏంటి బాబూ. పొద్దూకులు ఒకపే ఆలోచన: మనసు దిటవు చేసుకోవాలి. మనసుండాడే మారెమ్మ లాంటిది. మదినిని ఊసి ఊసి ఊదరెట్టుంది. కళ్ళాలు పెట్టి అదుపులోకి తెచ్చుకోవాలి... యింకా ఈడ నీకేం లోటు జరిగింది. ఇనివరక్కంటే జరిగిన మార్పేంటి?"

"అదిగాదు పెద్దిరెడ్డి: తిరిగేకాలు. తినే నోరు తీరిగ్గా కూర్చోలేవుట. నల్గొండలో ఎప్పుడూ సోమరి పోతులా తిరగలేదు. ఎదో

శ్రీ కాజ సుబ్బారావు

పని కలిపంకొని చేస్తునే ఉండేవాడ్ని తీరిక సమయాల్లో గూడా. ఇప్పుడిలా గోళ్ళు గిల్లుక

కార్మికవర్గ నియంతృత్వంపై మార్క్సిస్టు వైఖరి

సోవియట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' వివరణ

పెట్టుబడిదారీ వ్యవస్థనుండిసోషలిజానికి పరివర్తన చెందే దశలో వుండవలసిన రాజ్యాంగంగా కార్మికవర్గ నియంతృత్వ దారిద్రక అవస్థకాన్ని, బాధ్యతను కమ్యూనిజాన్ని స్థాపించినవాళ్లు సవిస్తరంగా రుజువు చేసినారు.

కార్మికవర్గ పాంథికవిప్లవం దోపిడీవర్గాల రాజకీయ అధికారాన్ని కూలదోసినా ఆ వర్గాలను ఒకేసారి రద్దుచేయలేదు. సోషలిస్టు విప్లవం జయించిన తర్వాతకూడా కొంతకాలం వరకు దోపిడీవర్గాలు ఉంటాయి. దోపిడీదార్లు పునరుత్థానవరకు, తమ అధికారాన్ని పునస్థాపించుకోడానికివాళ్లప్రయత్నింపకుండావుండలేదు. కార్మికవర్గ అధికారాన్ని నూతన సామాజిక వ్యవస్థనూ వాళ్లు వైరికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, సైద్ధాంతికంగా, నైతికంగా, పిచ్చి ఆవేశంతో నిరోధిస్తారు.

అందువల్లనే, విప్లవాన్ని రక్షించుకోడానికీ, కూలదోయబడిన దోపిడీవర్గాల నిరోధాన్ని అణచివేయడానికీ, విశేష కార్మికవర్గం అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవలసి వస్తుంది. ఈ చర్యలు ఒంటరి చర్యలుగా, విడి చర్యలుగా వుండకూడవు. వర్గశత్రువుల నిరోధాన్ని క్రమబద్ధంగా అణచడానికి. అంతిమంగా వాళ్ళను సంపూర్ణంగా కట్టడి చేయడానికి. నూతనవర్గం యొక్క రాజ్యాంగ అధికార రూపంలో ఒక సంఘటిత కేంద్రీకృత శక్తి అత్యవసరం. ఈ కేంద్రీకృత శక్తి, యీ రాజ్యాంగ అధికారమే కార్మికవర్గ నియంతృత్వం. దీనినే లెనిన్ "ఓడిపోయినప్పటికీ యింకా నాశనం కాకుండా, యింకా అంతరించకుండా, యింకా విరోధిస్తున్న, తన విరోధాన్ని యింకా తీవ్రతరం చేసిన; బూర్జువా వర్గంమీద కాణీలను అధికారాన్ని హస్తగతం చేసుకున్న శిశిష్ట కార్మిక వర్గమే" చేసే వర్గ పోరాటం అని నిర్వచించినారు. (సంపూర్ణ రచనలు, రష్యన్ ప్రచురణ, సంపుటి 29, పేజీ 350).

మితవాద అతికారవాదులతోనూ, విరోధించే దోపిడీదార్లమీద హింస ప్రయోగించవలసిన అవసరాన్ని నిరాకరించే అవకాశవాదుల మంచి మాటలతోనూ, లెనిన్ నిర్విరామంగా పోరాడినాడు. కానీ, వర్గపోరాటం క్లిష్ట దశలో వున్నప్పుడుకూడా హింసయొక్క ప్రాధాన్యతను అతిశయీకరించడాన్నీ, కార్మికవర్గ నియంతృత్వం హింసతో తాదాత్మ్యం చెందజాన్నీ, ఆయన నిర్ణయాత్మకంగా వ్యతిరేకించినాడు. సమాజం యొక్క ఆర్థిక వ్యవస్థనూ, యావత్తు పాంథిక రాజకీయ జీవిత విధానాన్నీ, సోషలిస్టు పద్ధతులమీద పునర్నిర్మించడమే కార్మికవర్గ నియంతృత్వంయొక్క ప్రధాన కర్తవ్యమనీ, దాని ధ్యేయమనీ, ఆయన వదేపదే నొక్కి చెప్పినాడు. 'కార్మికవర్గనియంతృత్వంలోని అంశం హింసఒక్కటే కాదు, అది ప్రధానమైనదికూడా కాదు, క్రమజీవుల అగ్రదళాన్ని, క్రమజీవుల ఏకైక నాయకుడైన కార్మికవర్గాన్ని సంఘటితపరిచి క్రమక్రమనాయకం చేయడం కార్మికవర్గ నియంతృత్వం యొక్క ప్రధాన సారం. సోషలిజాన్ని నిర్మించడం, సమాజంలోని వర్గ విభజనను అంతమొందించడం, సమాజంలోని పక్కులందరినీ క్రమజీవులుగా మార్చడం మనిషి మనిషి దోపిడీచేసే ప్రాతిపదికను తొలగించడం, కార్మికవర్గ నియంతృత్వం యొక్క లక్ష్యం." అని లెనిన్ అన్నాడు. (పై గ్రంథం పేజీ 358).

కార్మికవర్గ నియంతృత్వంయొక్క చారిత్రక ధ్యేయం నూతన సోషలిస్టు సమాజ నిర్మాణానికి పారత్యం. వహించడం. కాబట్టి. ఆర్థిక వ్యవస్థను సంఘటిత పరచడమూ. సంస్కృతిని నిర్మాణా వ్యాప్తిచేయడమూ, అది అరంభంకుండి నిర్వహించే పనులు. వర్గ శత్రువులను అణచే కర్తవ్యంలో విజయాలు కలిగే కొద్దీ, కార్మికవర్గ నియంతృత్వంయొక్క యీ ప్రాథమిక నిర్మాణాత్మక వృత్తులే మరింత పూర్తిగా, మరింత సమగ్రంగా అభివృద్ధిచెందేది.

కార్మికవర్గ నియంతృత్వం హింసప్రయోగించేది సమాజంలోని అన్నివర్గాలమీదకాదు. దోపిడీదార్లమీదమాత్రమే, అందువలనసమస్త శ్రామిక ప్రజల ప్రయోజనాలనూ ప్రతిబింబించి, వాళ్ళందరి సామూహికపీ అండదండలనూ పొందుతుంది. ఆ అండదండలులేకుండా అది మౌలిక సమస్యలను పరిష్కరించలేదు, కార్మికవర్గానికీ. శ్రామిక రైతాంగానికీ మధ్య పొత్తు కార్మికవర్గానికి ఆధిపత్యంవుండే పొత్తు, అదేవరసు సూత్రం, అదే కార్మికవర్గ నియంతృత్వానికి పునాది. అని లెనిన్ నొక్కి చెప్పినాడు.

సోవియట్ యూనియన్ మొదలైన సోషలిస్టు దేశాలు యదార్థ అనుభవాల ఆధారంలో కార్మికవర్గ నియంతృత్వంగురించిన మార్క్సిస్టు లెనినిస్టు బోధలు ఉజ్జలంగా పరిశీలనబడినాయి. రుజువు చేయబడినాయి, మరింత అభివృద్ధి చేయబడినాయి. సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక యిలా నొక్కి చెప్పింది: "సోషలిస్టు విప్లవం ద్వారా నే, కార్మికవర్గ నియంతృత్వం నెలకొల్పడం ద్వారానే, ప్రజలు సోషలిజాన్ని సాధించగలరని సోవియట్ అనుభవం నెల్లడించింది."

కార్మికవర్గ నియంతృత్వం గురించి సోవియట్ కమ్యూనిస్టు పార్టీ, యితర సోదర పార్టీలూ, అవలంబించిన సృష్టమైన దృఢమైన మార్క్సిస్టు-లెనినిస్టు వైఖరిమీద చైనా నాయకులు ఎడతెగకుండా విందాపూరితమైన దాడులు చేస్తూ దాన్ని బుద్ధిపూర్వకంగా వికృత పరుస్తున్నారు. మన లెనినిస్టు పార్టీమార్క్సిజం లెనినిజంపట్ల విశ్వాసం వదలిపెట్టిందనీ, కార్మికవర్గ నియంతృత్వ భావాన్ని విస్మరించిందనీ, పీతి నియమాల వన్నిటినీ విసర్జించిన వాళ్ళు మాత్రమే నిందితులగలరని సృష్టంగానే తెలుస్తూనే వుంది.

కార్మికవర్గ నియంతృత్వం సర్వకాలానికీ అవసరమైంది కాదని మార్క్సు, ఏంగెల్సు, లెనిన్, అనేకసార్లు నొక్కి చెప్పినారు. ఇది సమాజం యొక్క తాత్కాలికమైన, దారిద్రకంగా అశాశ్వతమైన, రాజకీయసంస్థ. పెట్టుబడి దారీ వ్యవస్థనుండి సోషలిజానికి పరివర్తన చెందే దశలో పని చేసేందుకు కల్పించబడింది. కార్మికవర్గ నియంతృత్వంయొక్క ఈ అశాశ్వతత్వం కార్మికవర్గంయొక్క స్వభావంలోనే, సమాజాన్ని సోషలిస్టు పునర్నిర్మాణం చేయడంలో కార్మికవర్గానికి అప్పగించబడిన కర్తవ్యాలలోనే, ఉద్భవించింది. తన అధికారాన్ని చిరస్థాయి చేసుకోదలచుకొని వర్గం దరిద్రలో కార్మికవర్గం ఒక్కటే. అది నియంతృత్వాన్ని చేపట్టవలసివచ్చిందంటే. సోషలిజం కొరకు జరిగే పోరాటాన్ని అవరించిన ప్రత్యేక దారిద్రక పరిస్థితులవల్లనే.

సోషలిస్టు సమాజాన్ని విజయవంతంగా నిర్మించడంలోనూ, కమ్యూనిజానికి కృషి చేయడంలోనూ సమకూరిన అనుభవాన్ని సోవియటు కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక సాధారణీకరించి కార్మికవర్గ నియంతృత్వం గురించి మార్క్సిజం లెనినిజం చేసిన బోధను సృజనాత్మకంగా మరింత అభివృద్ధి చేయడంలో ఒక అడుగు ముందుకు వేసింది. ఈ సందర్భంలో కామ్రేడ్ యస్. యస్. కృష్ణవ్ చరిత్రాత్మకమైన సేవ చేసినాడు. కార్మికవర్గ నియంతృత్వం, తన దారిద్రక కర్తవ్యం నిర్వర్తించిన తర్వాత, చరిత్రలో యే దశలో యే పరిస్థితులలో అనవసరమయ్యేదీ, లేక, లెనిన్ అన్నట్లు, విరమించుకొనేదీ చరిత్రలో యే దశలో కార్మికవర్గ నియంతృత్వ రాజ్యాంగం సమస్త ప్రజల సోషలిస్టు రాజ్యాంగంగా పరిణమించేదీ,చరిత్రలో ప్రప్రథమంగా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక ఇతమిత్థంగా నిర్వచించింది.

మనదేశంలో, ప్రచారంమైక దారిద్రక ప్రాముఖ్యంగల యీ సాంఘిక రాజకీయ పరివర్తన, కమ్యూనిస్టుపార్టీ మార్గదర్శకత్వంకింద జరిగింది. కమ్యూనిస్టుపార్టీ యీ పరివర్తన క్రమంలోని సారాన్ని వ్యక్తంచేసి, యీ పరివర్తనా వికాసానికి చైతన్యయుతంగా దర్శకత్వం వహించింది. సృజనాత్మక మార్క్సిజం లెనినిజంను వాంఛించేపార్టీమాత్రమే సోషలిస్టు రాజ్యాంగయంత్ర వికాసంలోని సంశ్లిష్ట గతి తర్కాలను అవిష్కరించగలదు, అటువంటి పార్టీ మాత్రమే.

కార్మికవర్గ నియంతృత్వ రాజ్యాంగం సమస్త ప్రజల రాజ్యాంగంగానూ, సమస్త ప్రజల రాజ్యాంగం కమ్యూనిస్టు ప్రజా స్వపరిపాలనగానూ, పరిణమించడంలోని వాస్తవతర్కాన్నీ అనివార్యతనూ నిర్వర్తించగల నిరూపించగలదు. ఈ ప్రశ్నలకు సోవియట్ కమ్యూనిస్టుపార్టీప్రణాళిక యిచ్చిన సృజనాత్మక సమాధానం ప్రస్తుతం మార్క్సిస్టు-లెనినిస్టు ఆలోచన క్రమానికి ఒక ప్రముఖశాస్త్రీయ నూతన ప్రవచనం అని న్యాయంగానే భావించబడుతూ వుంది. ఒకదేశపరిధులకు మాత్రమే యిది పరిమితం కాకాలదు. ఇతరజాతులు సోషలిస్టు పరివర్తనను మగించుకొని కమ్యూనిజం నిర్మాణానికి పూనుకున్నప్పుడు, కార్మికవర్గ నియంతృత్వ రాజ్యాంగం సమస్త ప్రజల రాజ్యాంగంగా వికసించడం గురించీ, కార్మికవర్గ ప్రజాస్వామ్యం సమస్త ప్రజల సోషలిస్టు ప్రజాస్వామ్యంగా వికసించడం గురించీ, సోవియట్ కమ్యూనిస్టు పార్టీచేసిన నిర్ణయాలు వర్ధమాన ప్రాముఖ్యం వహిస్తాయి.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 22వ మహాసభలో పని స్వతంత్రంగా నిలూనిందబడి వివరింపబడిన ఈ నిర్ణయాలు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో సార్వత్రిక గుర్తింపునూ మన్ననూ పొందినాయి కానీ, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక చేసిన సిద్ధాంత సూత్రాలను కార్మికవర్గంయొక్క వర్గ వైఖరుల నుండి తిరోగమించడం అనీ, కార్మిక వర్గాన్ని నిర్మాణరీత్యానూ సైతికంగానూ నిరాయుధీకరించడం"అనీ పెట్టుబడిదారీవ్యవస్థ పునరుద్ధరణకు తోడ్పాటు" అనికూడా భావించేవాళ్ల మార్క్సిస్టు లెనినిస్టులమని సొంత విపరీతపు పెట్టుకున్నవాళ్ళు కొందరు వున్నారు.

యీ ఆరోపణలు రుజువు చేయడానికి ఆధారా లేవీ వాళ్ళు చూపించడం చేదన్నది గమనార్హం. ఆధారాలకు బదులుగా, కొన్ని సూత్రాలూ సూక్తులూ గుదిగుచ్చి దేశకాల ఔచిత్యాలు లేకుండా కారణమ్య పరిశీలన చేస్తున్నారు. ఆ సూత్రాలూ సూక్తులూ ఒక మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతంలో కార్మికవర్గ నియంతృత్వ సమస్య. సోషలిస్టు రాజ్యాంగ యంత్ర సమస్య చాలా ముఖ్యమైనది. బూర్జువా ప్రభుత్వాన్ని కూలదోసిన తర్వాత కార్మికవర్గం స్థాపించే అధికారానికీ ప్రభుత్వానికీ వుండే స్వభావానికి గుణానికీ సంబంధించిన సమస్య అది; సోషలిస్టు సమాజ నిర్మాణానికి గల మార్గాలకూ, సాధనాలకూ సంబంధించిన సమస్య అది; సోషలిజం విజయానికి జరిగే కృషిలో, శ్రమజీవులమీద కార్మికవర్గం వహించే రాజకీయ మార్గదర్శకత్వానికి సంబంధించిన సమస్య అది; సోషలిస్టు ప్రజాస్వామ్య వికాస మార్గాలకు సంబంధించిన సమస్య అది; సోషలిస్టు రాజ్యాంగ యంత్రం కమ్యూనిస్టు ప్రజా స్వపరిపాలనగా వికసించడానికి సంబంధించిన సమస్య అది.

కార్మికవర్గ నియంతృత్వానికి సంబంధించిన బోధనలమీద కార్మికోద్యమంలోని మితవాద అతివాద అవకాశవాదులు ఉభయులూ సర్వదా తీవ్రంగా దాడిచేసినారు. కార్మికవర్గ నియంతృత్వానికి సంబంధించిన మార్క్సిస్టు సిద్ధాంతాన్ని లెనిన్ కేవలం సమర్థించడమే కాదు; ప్రపంచ కార్మికవర్గ ఆచరణనూ, కమ్యూనిస్టు ఉద్యమ ఆచరణనూ. అక్టోబర్ విప్లవ విజయాన్నీ, సాధారణీకరించడంద్వారా రూపొందించిన నిర్ణయాలతోనూ, సూత్రాలతోనూ ఆ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని సుసంపన్నంచెసి అభివృద్ధి చేసినాడు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో యీ నాడు "అతివాద" వాగాడంబరపు ముసుగు వేసుకున్న అవకాశవాదం విశేషించి ప్రమాదకరంగావుంది. చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకులు తికమకతోనూ, అప్పుడప్పుడు అభివృద్ధినిరోధ కత్వంతోనూ, కూడిన పంచకోళ్ళ కషాయాన్ని మార్క్సిజం లెనినిజంగా వడ్డిస్తున్నారు. విప్లవ సిద్ధాంతానికి వాళ్ళు విడాకులిచ్చినట్లు దీనివల్ల రుజువౌతున్నది. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రణాళికమీదా, కార్మికవర్గ నియంతృత్వ రాజ్యాంగం సమస్త ప్రజల సోషలిస్టు రాజ్యాంగంగా వికసించడం గురించి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ చేసిన సిద్ధాంతం మీదా, చైనా సిద్ధాంత వేత్తలు చాలా విషపూరితమైన దాడులు చేస్తున్నారు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ "పతనమైం"దనీ, కార్మికవర్గ నియంతృత్వ భావానికి "ద్రోహం" చేసిందనీ. యింకా యిటువంటివే నిందాపూరితమైన కట్టుకథలు అల్లి వాళ్ళు ప్రచారం చేస్తున్నారు.

మార్క్సిజం లెనినిజం యొక్క సృజనాత్మక జీవనానికి యెల్లప్పుడూ విధేయంగా వుంటున్న సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్మికవర్గ నియంతృత్వ బోధనలను ఉజ్వలంగా ఆచరణలోపెట్టి, నూతన సిద్ధాంత నిర్ణయాలతోనూ, సూత్రాలతోనూ సుసంపన్నం చేసింది.

సోషలిస్టు రాజ్యాంగానికి సంబంధించిన సిద్ధాంత సమస్యల మీద 'ఇజ్వెస్తియా' రాసిన సంపాదకీయ వరంపరలో మొదటిది యీ వ్యాసం ఇది ఆ పత్రిక యొక్క మే 16 సంచికలో వెలువడింది.

లెనిన్, అనేకసార్లు నొక్కి చెప్పినారు ఇది సమాజం యొక్క తాత్కాలికమైన, దారిద్రకంగా అశాశ్వతమైన, రాజకీయసంస్థ. పెట్టుబడి దారీ వ్యవస్థనుండి సోషలిజానికి పరివర్తన చెందే దశలో పని చేసేందుకు కల్పించబడింది. కార్మికవర్గ నియంతృత్వంయొక్క ఈ అశాశ్వతత్వం కార్మికవర్గంయొక్క స్వభావంలోనే, సమాజాన్ని సోషలిస్టు పునర్నిర్మాణం చేయడంలో కార్మికవర్గానికి అప్పగించబడిన కర్తవ్యాలలోనే, ఉద్భవించింది. తన అధికారాన్ని చిరస్థాయి చేసుకోదలచుకొని వర్గం దరిద్రలో కార్మికవర్గం ఒక్కటే. అది నియంతృత్వాన్ని చేపట్టవలసివచ్చిందంటే. సోషలిజం కొరకు జరిగే పోరాటాన్ని అవరించిన ప్రత్యేక దారిద్రక పరిస్థితులవల్లనే.

సోషలిస్టు సమాజాన్ని విజయవంతంగా నిర్మించడంలోనూ, కమ్యూనిజానికి కృషి చేయడంలోనూ సమకూరిన అనుభవాన్ని సోవియటు కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక సాధారణీకరించి కార్మికవర్గ నియంతృత్వం గురించి మార్క్సిజం లెనినిజం చేసిన బోధను సృజనాత్మకంగా మరింత అభివృద్ధి చేయడంలో ఒక అడుగు ముందుకు వేసింది. ఈ సందర్భంలో కామ్రేడ్ యస్. యస్. కృష్ణవ్ చరిత్రాత్మకమైన సేవ చేసినాడు. కార్మికవర్గ నియంతృత్వం, తన దారిద్రక కర్తవ్యం నిర్వర్తించిన తర్వాత, చరిత్రలో యే దశలో యే పరిస్థితులలో అనవసరమయ్యేదీ, లేక, లెనిన్ అన్నట్లు, విరమించుకొనేదీ చరిత్రలో యే దశలో కార్మికవర్గ నియంతృత్వ రాజ్యాంగం సమస్త ప్రజల సోషలిస్టు రాజ్యాంగంగా వికసించేదీ,చరిత్రలో ప్రప్రథమంగా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక ఇతమిత్థంగా నిర్వచించింది.

మనదేశంలో, ప్రచారంమైక దారిద్రక ప్రాముఖ్యంగల యీ సాంఘిక రాజకీయ పరివర్తన, కమ్యూనిస్టుపార్టీ మార్గదర్శకత్వంకింద జరిగింది. కమ్యూనిస్టుపార్టీ యీ పరివర్తనా క్రమంలోని సారాన్ని వ్యక్తంచేసి, యీ పరివర్తనా వికాసానికి చైతన్యయుతంగా దర్శకత్వం వహించింది. సృజనాత్మక మార్క్సిజం లెనినిజంను వాంఛించేపార్టీమాత్రమే సోషలిస్టు రాజ్యాంగయంత్ర వికాసంలోని సంశ్లిష్ట గతి తర్కాలను అవిష్కరించగలదు, అటువంటి పార్టీ మాత్రమే.

కార్మికవర్గ నియంతృత్వ రాజ్యాంగం సమస్త ప్రజల రాజ్యాంగంగానూ, సమస్త ప్రజల రాజ్యాంగం కమ్యూనిస్టు ప్రజా స్వపరిపాలనగానూ, పరిణమించడంలోని వాస్తవతర్కాన్నీ అనివార్యతనూ నిర్వర్తించగల నిరూపించగలదు. ఈ ప్రశ్నలకు సోవియట్ కమ్యూనిస్టుపార్టీప్రణాళిక యిచ్చిన సృజనాత్మక సమాధానం ప్రస్తుతం మార్క్సిస్టు-లెనినిస్టు ఆలోచన క్రమానికి ఒక ప్రముఖశాస్త్రీయ నూతన ప్రవచనం అని న్యాయంగానే భావించబడుతూ వుంది. ఒకదేశపరిధులకు మాత్రమే యిది పరిమితం కాకాలదు. ఇతరజాతులు సోషలిస్టు పరివర్తనను ముగించుకొని కమ్యూనిజం నిర్మాణానికి పూనుకున్నప్పుడు, కార్మికవర్గ నియంతృత్వ రాజ్యాంగం సమస్త ప్రజల రాజ్యాంగంగా వికసించడం గురించీ, కార్మికవర్గ ప్రజాస్వామ్యం సమస్త ప్రజల సోషలిస్టు ప్రజాస్వామ్యంగా వికసించడం గురించీ, సోవియట్ కమ్యూనిస్టు పార్టీచేసిన నిర్ణయాలు వర్ధమాన ప్రాముఖ్యం వహిస్తాయి.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 22వ మహాసభలో పని స్వతంత్రంగా నిలూనిందబడి వివరింపబడిన ఈ నిర్ణయాలు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో సార్వత్రిక గుర్తింపునూ మన్ననూ పొందినాయి కానీ, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక చేసిన సిద్ధాంత సూత్రాలను కార్మికవర్గంయొక్క వర్గ వైఖరుల నుండి తిరోగమించడం అనీ, కార్మిక వర్గాన్ని నిర్మాణరీత్యానూ సైతికంగానూ నిరాయుధీకరించడం"అనీ పెట్టుబడిదారీవ్యవస్థ పునరుద్ధరణకు తోడ్పాటు" అనికూడా భావించేవాళ్ల మార్క్సిస్టు లెనినిస్టులమని సొంత విపరీతపు పెట్టుకున్నవాళ్ళు కొందరు వున్నారు.

యీ ఆరోపణలు రుజువు చేయడానికి ఆధారా లేవీ వాళ్ళు చూపించడం చేదన్నది గమనార్హం. ఆధారాలకు బదులుగా, కొన్ని సూత్రాలూ సూక్తులూ గుదిగుచ్చి దేశకాల ఔచిత్యాలు లేకుండా కారణమ్య పరిశీలన చేస్తున్నారు. ఆ సూత్రాలూ సూక్తులూ ఒక ధ్యాలు లేక - వర్గస్వభావంగల వైరుధ్యాలు" ఈ సిద్ధాంత అభిప్రాయానికి అనుగుణంగానే చైనా నాయకులు సోషలిస్టు సమాజంలో లేని దోపిడీవర్గాలకోసం లేని బూర్జువా ప్రజా విరోధాల కోసం, లేని వర్గ పోరాటాల కోసం, మొదిగా చూస్తున్నారు. దీని ప్రాతిపదికపై సంపూర్ణ కమ్యూనిజం వరకు గ్రామికవర్గ నియంతృత్వం అవసరమని నిర్ణయానికి వస్తున్నాడు.

పరివర్తన కాలంలో అభివృద్ధి యొక్క నిశ్చిత సూత్రమైన వర్గ పోరాటం అనివార్య చైనా విశిష్ట లక్షణం, సోవియట్ సోషలిస్టు సమాజంలో సోషలిజం సంపూర్తిగా అంతిమ విజయాన్ని పాతించింది; తత్ఫలితంగా "ఎవరు జయించుతారు?" అనే సమస్య పరిష్కరింపబడింది. ఇప్పుడక్కడ పరివర్తన అత్యున్నత దశలోనే కమ్యూనిజంలోకి జరుగుతోంది, ఇలాంటి సోవియట్ సోషలిస్టు సమాజమూ, చైనాలోని పరివర్తనాకాలపు సోషలిజమూ ఒకటేనని చెప్పడానికి చేసే ప్రయత్నాలు - అలా వ్రయత్నించేవాడు వాస్తవ పరిస్థితిని చూడటం లేదనీ, లేక మార్క్సిజం-లెనినిజం, కమ్యూనిజం అళయాలతో ఎట్టి సంబంధమూ లేని లక్ష్యంతోనం ఈ వాస్తవానికి వక్రభాష్యం చెబుతున్నారనీ తెలియజేస్తున్నాయి.

లెనినిజంకు వక్రభాష్యం చెబుతూ చైనా నాయకులు గ్రామికవర్గ నియంతృత్వం ప్రధానంగా అందులోనూ ప్రత్యేకంగా హింసా సాధనం అని భావిస్తున్నారు. కాని ఆ నియంతృత్వం గ్రామిక ప్రజల సోషలిస్టు ప్రజాతంత్రపు నియంతృత్వం అని అత్యంతప్రధానమైన, అర్థవంతమైన అంశాన్ని చైనా నాయకులు మౌనంగా దాటవేస్తున్నారు.

గ్రామికవర్గ నియంతృత్వం పట్ల ఈ అవగాహనను హస్తగతం ఉంచుకొనే చైనాలో ప్రతుత్వాభివృద్ధి కొనసాగుతోంది. "మితవాద వ్యక్తులు, మితవాద అవకాశవాదులు" అనబడేవారికి వ్యతిరేకంగా పోరాటాన్ని విస్తృతంగా ప్రచారం చేసిన ఘటనను ఉదాహరణగా తీసుకోవచ్చు. దీనితోపాటు ప్రజలపై తీవ్ర నిర్బంధం విధానంకూడా ప్రారంభమైంది.1957 ఆగస్టులో చైనా రాష్ట్రపరిషత్తు స్టేట్ కౌన్సిల్ కార్మికులను పరిష్కారమార్గంలో పెట్టడానికి ఒక నిర్ణయం చేసింది. దీని ప్రకారం దర్యాప్తు, కోర్టు విచారణలేకుండా ఏదైనా పొదుణ్ణయినా ప్రత్యేకశిబిరాలలోఇంతకాలమని లేకుండా ఎన్నాళ్లయినా నిర్బంధించడానికి హక్కు ఉంటుంది. ఈ నిర్ణయం ప్రకారం 'కార్మికుల్ని సరియైనదారిలో పెట్టడానికి" గురియైన వ్యక్తులు ఎవరు? ఉదాహరణకు, "తమ పనినుండి మరో పనికి బదిలీని తిరస్కరిగచిన"వారు, "ఇతరుల పనిలో ఎట్టి కారణం లేకుండాజోక్యంకలుగచేసుకొనేవారూ"ఉన్నారు. ఈ ఉద్యమంవల్ల లక్షలాది ప్రజలు, దాదాపుకు లోనయ్యారు.సాధారణప్రజాతంత్రహక్కులను పౌర స్వాతంత్ర్యాలను మొరటుగా ఉల్లంఘించడం కాక అని దీనిని మరేమని అంటాం?

చైనా రాజ్యాంగ జీవితంలో సోషలిస్టు సూత్రాలను ఉల్లంఘించడం పరిపాటి అయింది. గ్రామికవర్గ నియంతృత్వ విధానంలో పార్టీ పాత్రను గురించిన మార్క్సిస్టు - లెనినిస్టు బోధనను వక్రభాష్యం చేసి, చైనా నాయకులు పార్టీ సంస్థలను "అధికార శక్తి" (కవాడింగ్‌పోర్స్‌గా) తయారుచేశారు. స్థానిక అధికారిడింగ్ పోర్సు న్యాయవిచారణ, న్యాయవాదశాఖ వదవుల కార్యకలాపాలన్నిటినీ ఈ "అధికారశక్తి"యే యే నిర్ణయించుతుంది. క్రమబద్ధం చేస్తుంది. న్యాయం పై పార్టీ సంస్థలను ప్రజలను సంఘటితపరచి చైతన్యవంతులనుచేయడం. అలాంటి అవరణను సమర్థించుకొనే ప్రయత్నంలో "విధానమే అధికారశక్తి" అని వదే పదే నొక్కి చెబుతున్నారు. పార్టీ కార్యకర్త "తత్వతికి కెప్టెన్" అంటున్నారు. అదంతా నమ్మవీలులేనంతదూరం పోయింది.ఒక్కొక్కప్పుడు జిల్లాపార్టీ కార్యదర్శి జడ్జిని కోర్టు నుండి వెళ్ళిపోవలసిందిని ఆజ్ఞాపించి, ఆయన స్థానంలో కూర్చుని తీపులను విచారించడం ప్రారంభించుతాడు. అలాంటి విషయాలను వక్రకథల నిర్మాణాత్మక అనుభవంగా పొగుడుతూ,ప్రచురిచేసి

చైనాలో సోషలిస్టు ప్రజాతంత్రాన్ని ఉల్లంఘించడాలు ప్రభుత్వ సంస్థల నిర్మాణంలోను, వాటి కార్యకలాపాల్లోను ప్రదర్శితమయ్యాయి, 1958 నుండి నేషనల్ పీపుల్స్ కాంగ్రెసుకు ఎన్నికలుజరగలేదు. ప్రభుత్వ ఉన్నతశాఖయైన ఈ కాంగ్రెస్ శిక్షణీయ రెండేళ్ళ కొకసారి ఎన్నుకోబడాలి. కాని ఆ వ్యవధి నియమించి ఇపుడది అమల్లో వుంది. పీపుల్స్ కాంగ్రెస్ స్థానిక శాఖలు మెజారిటీయొక్క సదవీకాలం ఈ సంవత్సరంవాటి సభ్యత్వం పునరుద్ధరించబడకుండానే, మూడవసారి అంతమవుతున్నది. ప్రభుత్వశాఖల సమావేశాలు కూడా నిర్ణీత సమయానికి కాకుండా, ఉల్లంఘించుతున్నాయి. ఉదాహరణకు నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ 1961 లో అసలు సమావేశమే కాలేదు. దాని వనిస్వరూపంకూడా మారిపోయింది. ఇటీవలి సంవత్సరాలలో నేషనల్ పీపుల్సు కాంగ్రెస్ ముఖ్యమైన విధులేమీ పాన్ చేయలేదు.

ఇటీవల నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ సమావేశాలు తప్పని పరిగా రహస్యంగా జరుగుతున్నాయి. కొన్ని సమావేశాల గురించి మాత్రం అధికార ప్రకటనలు మాత్రమే మత్రికలు వేశాయి. నన్నాహక సమావేశాలనబడే సమావేశాలను ఏర్పాటు చేయడం విస్తృతంగా సాగుతున్నది. ఇవి ఒకరకంగా రిహార్సల్స్ వంటివి. అధికారయుతంగా సమావేశాలు జరగకముందు తరిహార్సల్స్ జరుగుతున్నాయి. రెండవ నేషనల్ పీపుల్సు కాంగ్రెసు. నన్నాహక సమావేశాలలోనే ప్రధాన సంస్థలను ఎన్నుకోడం ప్రారంభించాడు.

చట్టబద్ధ ప్రజాతంత్రం, పార్టీ అంతరంగిక ప్రజాతంత్రాలు లేని కారణంగా చైనాలో గ్రామికవర్గ నియంతృత్వం కొద్దిమంది నాయకుల ముఠా నియంతృత్వంగా మారుతున్నది. మార్క్సిజం - లెనినిజంకు విరుద్ధమైన ఆచరణకు మావో సేంటుంగ్ వ్యక్తి పూజ పరాకాష్ఠమై అన్నింటినీ మించిపోయింది. స్టాలిన్ వ్యక్తిపూజను మా పార్టీ బట్టబయలు చేసినపుడు, చైనా నాయకులు అది తమకు విరుద్ధంగాసా గించినదనీ, తమ సిద్ధాంతానికీ, ఆచరణకూ వ్యతిరేకంగా ఉద్దేశింపబడిందనీ భావించారంటే సకారణమైనదే.

సోవియటు యూనియను కమ్యూనిస్టుపార్టీలోను ఇతర సోదర పార్టీలలోను "రివిజనిజం" గురించి పెకింగు నాయకులు గగ్గోలుపెడుతున్నారు. తమ లెనినిస్టు వ్యతిరేక ప్రభుత్వ, పార్టీ ఆచరణలను గత అయిదారేండ్లుగా ఈ పెదబొబ్బలతో కప్పిపుచ్చుకోవాలని చూస్తున్నారు.

దోపిడీవర్గాల రాజకీయాధికారాన్ని కూలిపేస్తున్నప్పుడు, కూలిపేసిన తర్వాత రాజ్యాధికారస్వభావం, గుణమూ గురించి చైనా సిద్ధాంతవేత్తల అభిప్రాయాలు మార్క్సిస్టు - లెనినిస్టు ఆలోచనావరులకంటే విద్వాంత విస్పష్టతగాని, శాస్త్రీయమైన కచ్చిత పైబరిగానీ లేవు.

విప్లవం అభివృద్ధి చెందే మొదటి కాలంలో, విప్లవ ప్రభవ దశలో, చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు చైనాలో ఏర్పడిన అధికారాన్ని "ప్రజల ప్రజాతంత్ర, నియంతృత్వం" అని నిర్వచించారు. "ప్రజలు" అంటే. కార్మికవర్గం రైతాంగం. మధ్యతరగతి (పెటిబూర్జువా) జాతీయబూర్జువా అనే అర్థంలోవాడారు.చైనాలో ప్రభుత్వ విధానం. "మార్క్సిస్టులు సర్వదా అర్థం చేసుకొన్న గ్రామికవర్గ నియంతృత్వ సిద్ధాంతానికి భిన్నమైన" ఆ వర్గాల నియంతృత్వమని వారా నాడు చెప్పారు.

ఈ అవగాహన సహజంగా మార్క్సిజానికి విరుద్ధం, ఈ సమస్యను కామ్రేడ్ యంగ్ లెనిన్ సిద్ధాంతానికి వదిలేయవలసినదే. ఈ సందర్భంలో అనేకులు "కార్మికవర్గ నాయకత్వాన కార్మికవర్గ రైతాంగాల విప్లవ ప్రజాతంత్ర నియంతృత్వం" అని ఈ సందర్భంలో అనియుండవచ్చు. కాని చాలకాలంవరకు చైనా సిద్ధాంతవేత్తలు గ్రామికవర్గ నాయకత్వ విషయమై మౌనంగా ఉండుకొన్నారు. విప్లవం విజయంపొందిన కొన్నేళ్ల తర్వాత చైనాలోని ప్రభుత్వ విధానం "కార్మికవర్గనాయకత్వాన,ప్రజలప్రజాతంత్రవిప్లవం"అనీ "అది కార్మికవర్గ రైతాంగాల మైత్రిపై ఆధారపడి ఏర్పడినదనీ, అంతకు మినహా మరేమీ కాదనీ వారు ప్రకటించారు.

ఇది ఒకమాందరుగే కాని, దీనికీ మార్క్సిజానికీ చాలదూరం. చైనా కమ్యూనిస్టుపార్టీలో ఎవరి నియంతృత్వం ఉన్నదనే ప్రశ్నకు ఈ క్రింది విధంగా సమాధాన మివ్వబడింది: "కార్మికవర్గమూ, దాని నాయకత్వాన ఉన్న ప్రజలూ...ప్రజలందరికీ ప